Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDIDATES PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

HOUSE FOR RENT
3800 Square feet, 1st Floor,
Door.No.1-83-10/1, HIG-98
Sector-1, Double Road,
MVP Colony,
Visakhapatnam-17
Opposite to House of Spice
Contact :
9866333203
9849258010

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 149 విశాఖపట్నం, 23 మార్చి 2025 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



## రాష్ట్ర అభివృద్ధిపై సమగ్ర ప్రణాళిక

- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది
- కూటమి ప్రభుత్వం వ్యవస్థలను పటిష్టపరుస్తూ ముందుకు వెళ్తోంది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- కర్నూలు జిల్లా, పుడిచర్లలో ఫామ్ పాండ్స్ నిర్మాణానికి భూమి పూజ
- రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శ్రీకారం

**కర్నూలు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మా ప్రభుత్వంలో వ్యవస్థలను పటిష్ట పరుచుకుంటూ ముందుకు వెళ్తున్నామ'ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , పంచాయతీరాజ్ గ్రామీ ణాభివృద్ధి శాఖమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కల్పించే దిశగా ఉపాధి హామీ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం, పుడిచెర్లలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో సేద్యపు నీటి కుంటల(ఫామ్ పాండ్స్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షా 55 వేల ఫామ్ పాండ్స్ నిర్మాణానికి శంకుస్థాపన



చేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కల్యాణ మాట్లాడుతూ... ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనుభవజ్ఞుల్కెన ముఖ్యమంత్రి ఉండబట్టే పల్లె పండుగ విజయవంతం అయ్యిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి అంటే రైతన్న బలపడాలి. ఉపాధి హామీ పనులతో అన్నదాతల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలి. అదే కూటమి ప్రభుత్వ ఆశయం అన్నారు. త్వరలో నియోజకవర్గానికి రెండు రోజులు పర్యటించి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు. కొణిదెల గ్రామ

మిగతా 2లో

## ఆర్థిక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

- అధికారులకు కీలక సూచనలు



**అమరావతి , (విశాఖ సమాచారమ్):** ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, దిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు.

## విశాఖ మేయర్‌పై అవిశ్వాసం

- సిద్ధమైన కూటమి నేతలు.. కలెక్టర్‌కు వినతి పత్రం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి సభ్యులు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు కూటమి నేతలు పీలా శ్రీనివాసరావు, వెలగపూడి, గణబాబు, గండి బాబ్జి, మరికొంత మంది నేతలు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవలే వైకాపాకు చెందిన ఆరుగురు

...(మిగతా 2లో)

## పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట

- తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తూ అందరినీ అప్రమత్తం చేయాలి
- లిక్రైసిస్ మేనేజ్మెంట్ సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, (విశాఖ సమాచారమ్):** పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించి కార్మికులను, ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను, పరిశ్రమల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్కడ పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పించుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పటించాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో శనివారం ఉదయం వివిధ విభాగాల అధికారులు, పరిశ్రమల నిర్వాహకులతో కూడిన జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్ గా గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా పరిశ్రమల్లో పని చేసే సిబ్బందిని, చుట్టు పక్కల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారణకు పటిష్ట

...(మిగతా 2లో)

## ఎస్సీ వర్గీకరణ పై జగన్ వైఖరేంటో చెప్పాలి

- మందకృష్ణ మాదిగ డిమాండ్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ వర్గీకరణపై ఏపీ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును గురువారం ప్రవేశ పెట్టగా.. ఈ బిల్లుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

...(మిగతా 2లో)

## ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆది మహాలక్ష్మి, అష్టలక్ష్మి అమ్మ జన్ ఆశీర్వాద యాత్రను నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. జిల్లా పరిషత్ జంక్షన్ సమీపంలో గల రాజస్థాన్ సాంస్కృతిక మండల్ భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో యాత్రను ప్రారంభించారు. ముందుగా ఆది మహాలక్ష్మి, అష్టలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని పోలీస్ కమిషనర్ పూజలు చేశారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి యాత్రను ప్రారంభించారు. లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి, అష్టలక్ష్మి జన్ ఆశీర్వాద యాత్రను అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ నిర్వహిస్తోంది. సమ్మేళన్ జాతీయ కార్యదర్శి,

...(మిగతా 2లో)

## ఆన్‌లైన్ మనీ గేమింగ్ వెబ్‌సైట్‌లపై డీజీజీఐ కొరడా



**దిల్లీ:** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థల పై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థిక శాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. "సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నాం. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశాం" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి

...(మిగతా 2లో)

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**నెల్లూరు, (విశాఖ సమాచారమ్):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వడ్లపూడిలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటోను బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతులు వరుణ్, నందకిషోర్,

...(మిగతా 2లో)

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం



### సాగర్ తీరాన ఆధ్యాత్మిక శోభ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్) :** సాగర్ తీరాన ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది. గురజాడ కళాక్షేత్రాలో శ్రీ వెంకటన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామాచార్యులు ప్రవచనంతో.. గోవింద నామస్మరణతో మారుమోగింది. భక్తి మార్గంలో రథసారథులుగా అన్నమయ్య సేవలో నిస్వార్థంగా తమ సమయాన్ని అంకితం చేస్తూ సంస్కృతి, సంప్రదాయాలకు వారధులుగా నిలుస్తున్న మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చిరు సత్కారాలు చేయాలనే ఉద్దేశంతో శ్రీ వెంకటన్నమాచార్య సేవ ట్రస్ట్ సంకల్పించింది. ఇందులో భాగంగా నగరంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న 5 శ్రీమూర్తులకు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవో శ్రీమతి శోభారాణి, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ సంధ్యాదేవి, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవీ, బ్యాడ్మింటన్ నేషనల్ ఛాంపియన్, కార్పొరేటర్ ఉషశ్రీ పెద్ది శెట్టి, సరిపల్లి భాస్కరమ్మలకు అన్నమయ్య విశిష్ట సేవ పురస్కారాలతో గౌరవించింది. ట్రస్ట్ చీఫ్ డైరెక్టర్ సునీత కొటారిని విశిష్ట సేవ రత్న బిరుదుతో అన్నమయ్య వంశీకులు

శ్రీ తాళ్లపాక స్వామి దంపతులు పురస్కారం అందించారు. అనంతరం మహిళలకు వివిధ ఆట పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవాలు నిర్వహించి అన్నమయ్య సేవకు సహకారం అందిస్తున్న

...(మిగతా 2లో)

# కొత్త నైపుణ్యాలను యువత అలవర్చుకోవాలి

**- ఎంపీ శ్రీభరత్**




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను రూపకల్పన చేయడం, అగ్రగామి పరిశ్రమలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను, సరికొత్త నైపుణ్య శిక్షణను అందించడంపై దృష్టి పెట్టిందని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. బోయింగ్ ఇండియా, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ (ఎల్ఎల్ఎఫ్) సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో శిక్షణ పొందిన మూడవ బ్యాచ్ విద్యార్థులను శనివారం ఎంపీ అభినందించారు. విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను సన్మానించారు. కొత్త నైపుణ్యాలను యువత అలవర్చుకోవాలని సూచించారు. బోయింగ్ ఇండియా దక్షిణ ఆసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే మాట్లాడుతూ, మేము చేసిన తాజా వాణిజ్య మార్కెట్ అంచనా ప్రకారం, వచ్చే 20 ఏళ్లలో దక్షిణాసియాలో 37,000 పైలట్లు, అంతే స్థాయిలో టెక్నీషియన్ల అవసరం ఉంటుంది. ఈ డిమాండ్‌లో 90 శాతం భారత్ నుండే ఉంటుంది. అందుకే ఆంధ్రప్రదేశ్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో యువతను నైపుణ్యాలతో సిద్ధం చేయడం ఎంతో అవసరం అని అన్నారు. ఉప సంచాలకుడు (ట్రైనింగ్ - ప్లేస్‌మెంట్) డాక్టర్ రామకృష్ణ రావు, బోయింగ్ ఇండియా, ఎల్ఎల్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# విశాఖ మేయర్‌పై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే. నాలుగేళ్ల పాటు మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టకూడదన్న చట్టం అమల్లో ఉండటంతో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ఇప్పటివరకు అవిశ్వాసం పెట్టలేదు. మార్చి 18తో నాలుగేళ్ల కాలపరిమితి పూర్తవనున్న నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ 'మేయర్' పీఠం దక్కించుకోవడానికి కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

# పేదరిక నిర్మూలనకు పి-4 విధానం దోహదం

**అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్టణం, (విశాఖ సమాచారమ్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి-4 (పబ్లిక్, ప్రయివేటు, పీపుల్స్, పార్టనర్ షిప్) విధానం పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందని, అధికారులు దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించి లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, అధికారులతో కలిసి శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పి-4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యపడుతుందని, అందరూ దీని ఆవశ్యకతను తెలుసుకొని భాగస్వామ్యం కావాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి, ఔత్సాహికులకు ఈ విధానం ద్వారా తగిన సాయం అందుతుందని పేర్కొన్నారు. ఆయా వర్గాల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకొని యంత్రాంగం తరఫు నుంచి మరింత సాయం అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులను గుర్తించి దానికి తగ్గ చర్యలు చేపట్టాలని సమావేశంలో భాగంగా ఆదేశించారు. రైతులకు సకాలంలో సలహాలు అందించాలని, క్లిష్టమైన పరిస్థితుల్లో వారికి అండగా నిలవాలని చెప్పారు. మత్స్యకారులకు పూర్తిస్థాయి సహకారం అందించాలని, వారి ఉత్పత్తులను అమ్ముకునేందుకు సదుపాయం కల్పించాలని, చేపల వేటలో వినియోగించే పాత వలల సేకరణకు హార్బర్ ప్రాంతంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా రైతు సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్యకార మహిళలు, వీధి వ్యాపారాలు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహించుకునే వారు పలు అంశాలపై సలహాలు, సూచనలు అందజేశారు. అధికారుల ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, సచివాలయాల కోఆర్డినేటర్ ఉషారాణి, వ్యవసాయ అధికారి అప్పలస్వామి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణ రావు, పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు జ్ఞానపీఠ్ అవార్డు

**ఢిల్లీ:** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం. భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'జ్ఞానపీఠ్ అవార్డు'ను అందజేస్తారు. 1944లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని.. దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత. ఈ పురస్కారం కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారు. హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అద్భుతమైన కృషికిగానూ ఈ అవార్డు వరించింది. 1999లో ఆయన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఇక గత ఏడాది ఉర్దూ కవి, సినీ గేయరచయిత గుల్జార్ , సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య ఈ పురస్కారాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.

# మాస్టర్‌ప్లాన్‌లో రహదారుల ఎలైన్‌మెంట్ మార్చాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)** వీఎంఆర్‌డీఏ రూపొందించిన మాస్టర్ ప్లాన్ 2041కి సంబంధించి వైజాగ్ పోర్ట్ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నేరెళ్ళ వలస మీదుగా వెళ్లే 70 మీటర్ల రహదారి ఎలైన్‌మెంట్ మార్పు చేయాలని ఆయా ప్రాంత ప్రజలు వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఛైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మధ్య, ఎగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన మేమంతా ఎంతో కష్టపడి నేరెళ్లవలస వద్ద వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన పలు లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేశామని, అలానే అదే రహదారిలో అనేక మంది పలు లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ లో ఆయా రాజకీయ నాయకుల అవసరాలకు అనుగుణంగా భోగాపురం విమానాశ్రయం వెళ్లేందుకు నేరెళ్ల వలస వద్ద వారి స్థలాల మీదుగా 70 మీటర్ల రహదారి నిర్మాణం ప్రతిపాదన చేశారని, ఇదే కొనసాగితే తమ స్థలాలు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల 70 మీటర్ల రహదారి ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ త్వరలో మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు స్వీకరించి అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో మాస్టర్ ప్లాన్ సవరిస్తామని హామీ ఇచ్చారు.

# జనరల్ స్టోర్‌లో అగ్నిప్రమాదం

**పీఎం పాలెం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ గణేష్ నగర్‌లో ఓ కిరాణా జనరల్ స్టోర్‌లో విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో స్టోర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు, కిరాణా సామాగ్రి మంటల్లో దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ. 15 లక్షల నష్టం వాటిల్లిందని దుకాణం యజమాని శ్రీధర్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పీఎం పాలెం పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

సురేంద్రగా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుల మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఈ ఘటనతో రోడ్డుపై భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులకు స్థానికులు వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనాలను అతివేగంగా నడపొద్దని వాహదారులకు పోలీసులు సూచించారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని డ్రైవింగ్ చేయాలని పోలీసులు సూచించారు.



# ట్రంప్ 'గోల్డ్ కార్డ్'కు భలే గిరాకీ

**ఒక్కరోజే 1000 విక్రయం**

**అమెరికా :** డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన 'గోల్డ్ కార్డు'కు భారీ స్పందన వస్తోందని, ఒక్కరోజే 1000 కార్డులను విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హెూవర్డ్ లుట్నిక్ వెల్లడించారు. వీటి ద్వారా 5బిలియన్ డాలర్లు సేకరించామని చెప్పారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. లక్షలాది మంది ఈ కార్డును కొనేందుకు సిద్ధంగా ఉన్నారని, వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా 3.7కోట్ల మందికి ఈ కార్డు కొనే సామర్థ్యం ఉంది. కనీసం 10లక్షల మంది దీనిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు" అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ కార్డు ప్రవేశ పెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచనే అని చెప్పారు. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే తన బాధ్యత అని, దీన్ని అమలు చేసే ప్రణాళిక తన వద్ద ఉందన్నారు.

**ఇన్వెస్టర్ వీసాతో..**

ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 (ఇన్వెస్టర్ వీసా) స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. 5 మిలియన్ డాలర్లు చెల్లించ గలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామని, వారు అమెరికాకు వచ్చి భారీగా ఖర్చుపెడితే స్థానికంగా ఉద్యోగాలు కూడా పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు.

ఇదే విషయంపై ఇటీవల మరో సందర్భంలో లుట్నిక్ మాట్లాడుతూ.. 2.5లక్షల మంది ఈ గోల్డ్ కార్డు కొనేందుకు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. ఈబీ-5 ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నాం. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు.

ఈబీ-5 వీసా విధానాన్ని అమెరికా 1990లో తీసుకొచ్చింది. వేలాది మంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఇటీవల జరిపిన అధ్యయనంలో తేలింది. దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు. తాజాగా దీని స్థానంలో గోల్డ్ కార్డును ప్రవేశపెడుతున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

# జైలు నుంచి పోసాని విడుదల



**గుంటూరు:** సినీ నటుడు పోసాని కృష్ణమురళి గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి జి.స్పందన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గుంటూరు జిల్లా జైలు నుంచి అధికారులు పోసానిని విడుదల చేశారు. సీఎం చంద్రబాబు ఫొటోలను మార్ఫింగ్ చేసి, ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కూడా దుర్భాషలాడుతూ పోసాని గతంలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీఐడీ పోలీసులు ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. కర్నూలు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తీసుకువచ్చి గుంటూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. అప్పటి నుంచి ఇక్కడి జిల్లా జైల్లో ఉన్న పోసాని పిటిషన్ దాఖలు చేయడంతో జడ్జి బెయిల్ మంజూరు చేశారు. రూ.2 లక్షల విలువతో ఇద్దరు వ్యక్తులు జామీను ఇవ్వాలని, జైలు నుంచి విడుదలైన అనంతరం దేశం విడిచి వెళ్లరాదని, కేసు గురించి ఎక్కడా ప్రకటనలు చేయరాదని షరతులు విధించారు. నాలుగు వారాలపాటు ప్రతి మంగళ, గురువారాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల్లోపు మంగళగిరిలోని సీఐడీ పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని తెలిపారు. సాక్షులపై ఎలాంటి ప్రభావం చూపరాదని, కేసు దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించారు.

# ఆన్‌లైన్ మనీ గేమింగ్ వెబ్‌సైట్‌లపై డీజీజీఐ కొరడా

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంది. "సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించాం. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలి. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి" అని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

# పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు చేపట్టాలని చెప్పారు. కార్మికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలకు కలెక్టర్ సూచించారు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు, ప్రజల ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేశ్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, డీఎఫ్‌వో, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ యాత్ర వివరాలు తెలిపారు. ప్రజలందరికీ ఆది మహాలక్ష్మి ఆశీర్వచనాలు లభించాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్రను చేపట్టామన్నారు. ఏప్రిల్ నాల్గవ తేదీ వరకు మొదటి దశలో 12 రోజులు, తర్వాత ఏప్రిల్ 21 నుండి 26 వ తేదీ వరకు ఆరు రోజులు మొత్తం 18 రోజులపాటు ఆంధ్రప్రదేశ్ లో జన్ ఆశీర్వాద్ యాత్ర కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈనెల 22 23 24 తేదీలలో మహా నగరంలో, 25 నుండి 28 వరకు విజయనగరం, శ్రీకాకుళంలో యాత్ర నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం కాకినాడ, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, కర్నూలు, శ్రీశైలం, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, రేణిగుంట మీదుగా చెన్నై చేరుకుంటుందని చాంద్ మాల్ అగర్వాల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, తమిళనాడు, గోవా, అండమాన్ నికోబార్ దీవులలో మొత్తం 90 రోజుల పాటు ఆశీర్వాద్ యాత్ర కొనసాగుతుందని చాంద్ మాల్ అగర్వాల్ వివరించారు. రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో అఖిల భారతీయ అగ్రవాల్ సమ్మేళన్ జాతీయ అధ్యక్షులు గోపాల్ శరణ్ గార్గ్, సమ్మేళన్ ప్రతినిధులు ప్రకాష్ చంద్ గోయల్, ఎంపీ గోయల్ , వినీత్ లోహియా, సుమన్ ప్రకాష్, వికాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై జగన్ వైఖరేంటో చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఏపీ సీఎం చంద్రబాబు మొదటి నుంచి అండగా ఉన్నారని మందకృష్ణ మాదిగ తెలిపారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనమన్నారు. ఎస్సీ వర్గీకరణకు కార్యకర్తలు ఎంతో పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబుకు, జగన్‌కు మధ్య చాలా తేడా ఉందని అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉంటే ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదని మందకృష్ణ అన్నారు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకు జగన్ మాకు అనుమతి ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణ పై తమ అభిప్రాయాన్ని వైసీపీ ఇంకా చెప్పలేదు. ఎస్సీ వర్గీకరణ పై జగన్ వైఖరేంటో స్పష్టం చేయాలన్నారు. దళితుల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. సురేష్ ద్వారా జగన్ తన అభిప్రాయం చెప్పించారా అనే సందేహం వస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని మందకృష్ణ వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర అభివృద్ధిపై సమగ్ర ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి కోసం సొంత ట్రస్ట్ నుంచి రూ. 50 లక్షలు ప్రకటించారు. పల్లె పండుగ పనుల్లో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో ఉంది. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఉపాధి హామీ కింద ఇప్పటి వరకు రూ. 9,597 కోట్లు ఖర్చు చేశాం. అని డిప్యూటీ సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే కూటమి లక్ష్యమన్నారు. తలకు పాగా చుట్టి.. పార చేతబట్టి.. కాగా ఉపముఖ్యమంత్రి స్వయంగా ఫామ్ పాండ్ తవ్వకానికి శ్రీకారం చుట్టారు. సొంత వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం అలవాటు ఉన్న ఆయన తలకు పాగా చుట్టి రైతుగా మారిపోయారు. గడ్డపార చేతబట్టి శంకుస్థాపనకు సిద్ధం చేసిన ప్రాంతంలో గణపతిని పూజించి కుంట తవ్వకాన్ని ప్రారంభించారు. కర్నూలు పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ భైరెడ్డి శబరి, నందికొట్కూరు శాసన సభ్యులు జయసూర్య, పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ శ్రీ రంజిత్ భాషా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)



సుమారు 300 మంది టీం లీడర్లు ను సత్కరించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, రైటర్స్ అకాడమీ లీడర్ రమణమూర్తి ఈ సందర్భంలో మాట్లాడుతూ ఇంత విశిష్ట సేవలు అందించడం కేవలం అన్నమాచార్య సంస్థకు మాత్రమే చెల్లిందని ట్రస్ట్ సభ్యులను కొనియాడారు. కార్యక్రమంలో అన్నమయ్య సేవా టీం లీడర్లు మానేపల్లి లక్ష్మి, విజయ, నాగలక్ష్మి, సుమ, టీం లీడర్లు సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలందరినీ తాళ్లపాక స్వామీజీ సత్కరించారు.



# తాగునీటి బోరు ప్రారంభోత్సవం



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని దిబ్బిడి గ్రామంలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీటీసీలు ఫోరం అధ్యక్షులు, బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండా రాంబాబు తన జడ్పిటిసి నిధులతో దిబ్బిడి వైయస్సార్ పార్టీ నాయకుల అభ్యర్థన మేరకు చిన్నివారి కల్లాల వద్ద, మరియు సియ్యాద్రి వారి కల్లాల వద్ద మంచినీటి బోర్ కి కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి మాణిక్యం, వైస్ ఎంపీపీ గొంపాచినబాబు, వైస్ ప్రెసిడెంట్ చిన్ని పైడ్రాజు, మాజీ సర్పంచ్ గొంప అప్పారావు , భీమవరం ప్రెసిడెంట్ పినపోలు రామనాయుడు, పొట్టి దొరపాలెం వైస్ ప్రెసిడెంట్ గుద్దేటి శ్రీను, జొన్నపల్లి అప్పారావు, సేనాపతి వెంకట అప్పారావు, కంటిపాము రమేష్, జెర్రిపోతుల ముత్యాలయుడు, చిన్నిరాజు, జెర్రిపోతుల పెద అప్పారావు, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రమైన ఎం ఎన్ ఆర్ జి ఎస్ కార్యాలయం ఎదుట శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వామా పిడి పూర్ణిమ దేవి ముఖ్య అతిథిగా హాజరై మండలంలో ఉన్న 30 పంచాయితీల్లో సామాజికతనికి విషయాలను ప్రజా వేదిక ముందు ఉంచారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషాశ్రీ, ఏపీవో చెన్నారావు, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

## అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి.. భారతీయ విద్యార్థులకు కేంద్రం సూచన



**దిల్లీ:** అమెరికాలోని భారతీయ విద్యార్థులు అక్కడి చట్టాలకు కట్టుబడి ఉండాలని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం సూచించింది. ఇటీవల ఇద్దరు భారతీయ విద్యార్థుల విషయంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ సూచన జారీ చేసింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొంది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవని, వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్‌గా ఉన్న బదర్‌ఖాన్ సురి విశ్వవిద్యాలయంలో హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికారులు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీంతో అతడి వీసాను రద్దు చేయడమే గాక.. గత సోమవారం వర్జీనియాలోని నివాసం నుంచి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే తర్వాత అతడికి తాత్కాలిక ఉపశమనం లభించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు అతడి బహిష్కరణకు వీల్లేదని వర్జీనియా కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. అలాగే పాలస్తీనా అనుకూల నిరసనల్లో చురుగ్గా పాల్గొన్నందుకు భారతీయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసా రద్దయిన విషయం విదితమే. తీవ్రవాద సంస్థ హమాస్‌కు మద్దతు తెలిపేలా ఆమె కార్యకలాపాలు ఉన్నాయని పేర్కొంటూ అమెరికా ఈ చర్య తీసుకుంది. వీసా ఈనెల 5న రద్దు కావడంతో ఆమె తనకు తానుగా అమెరికాను వీడారు. ఈ వరుస పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. వారిద్దరూ సహాయం కోసం అమెరికాలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించలేదని విదేశాంగ శాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

““విదేశీ పౌరులు భారతదేశానికి వచ్చినప్పుడు, వారు మన చట్టాలు, నిబంధనలకు కట్టుబడి ఉండాలని మనం ఆశిస్తాం. అదేవిధంగా భారతీయ పౌరులు విదేశాలలో ఉన్నప్పుడు వారు కూడా అక్కడి చట్టాలు, నిబంధనలను పాటించాలి” అని ఆయన స్పష్టంచేశారు. ఇటీవల కాలేజీలు, స్కూళ్లు, యూనివర్సిటీలను ఉద్దేశించి ట్రంప్ హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. “చట్టవిరుద్ధ నిరసనలను అనుమతించే కాలేజీ, స్కూల్ లేదా యూనివర్సిటీలకు అన్ని ఫెడరల్ నిధులు నిలిపివేస్తా. ఆందోళనకారులను జైలుకు లేదా వారి స్వదేశానికి పంపించడం జరుగుతుంది. అమెరికా విద్యార్థులైతే శాశ్వత బహిష్కరణ లేదా కేసు తీవ్రతను బట్టి అరెస్టు ఉంటుంది. ఇందులో ఎటువంటి దాపరికం లేదు” అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఆ హెచ్చరికల ప్రభావం సురి, శ్రీనివాసన్‌పై కనిపించింది.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి జిల్లాకు రాక కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్.పి.



విజయనగరం, మార్చి 22:రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు ఫోలియో జడ్జి జస్టిస్ చీమలపాటి రవి శనివారం జిల్లా పర్యటనకు నగరానికి చేరుకున్నారు. జిల్లా కోర్టులో జరిగిన న్యాయాధికారుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవిని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయికల్యాణ్ చక్రవర్తి కూడా వున్నారు.


**భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి. నెం.2443, భీమునిపట్నం- 531163**
**ఫోన్ నెంబర్లు: 08933-228234,9642726662**

ఎన్నికల ప్రకటన

భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి, నెం. 2443, భీమునిపట్నం యొక్క ఖాళీ అగు ఇద్దరు డైరెక్టర్లుకు తే. 15-04-2025ది మంగళవారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 3.00 ల వరకు భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి,డోర్. నెం. 10-36-284, కృష్ణాకోలని బస్ స్టాండ్, భీమునిపట్నం ఆవరణములో ఎన్నికలు జరపబడును.

| | |
|---|---|
| ఎన్నికల ప్రక్రియ | :-బిల్డింగ్ సొసైటీ కార్యాలయంలో |
| నామినేషను ఫారములు స్వీకరణ | :-తే. 28-03-2025ది శుక్రవారం ఉదయం గం.10.00ల నుండి సాయంత్రం గం.4.00 ల వరకు. |
| నామినేషనులు పరిశీలన | :- తే. 29-03-2025ది శనివారం ఉదయం గం. 10.00 లనుండి. |
| నామినేషనులుఉపసంహరణ | :-తే. 30-03-2025ది ఆదివారం సాయంత్రం గం. 5.00 ల వరకు |

పై తెలిపిన విషయములు సంఘ సభ్యులు అందరకు ఇందు మూలముగా తెలియజేయడమైనది. తదుపరి సమాచారం నిమిత్తం సంఘం పని చేయు వేళలలో సంఘం నుండి తెలుసుకోవలసిందిగాకోరడమైనది.

ఎన్నికల అధికారి
BMACBS Ltd., భీమునిపట్నం.

భీమునిపట్నం
తే. 23-03-2025ది


# నేడు ఉచిత ఎముకల దృఢత్వ పరీక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పట్టణంలోని నోబెల్ చారిటీస్ భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకల దృఢత్వ పరీక్ష.. మరియు ఎముకల వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ శరగడం నూకరాజు తెలిపారు.. ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు .పట్టణంలోని గవరపాలెం సాయి నగర్ లోని శిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఈ ఎముకల వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే ఈ ఎముకల వైద్య శిబిరంలో 3 వేల రూపాయల విలువచేసే ఎముకల దుడత్వ పరీక్ష ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం కు చెందిన ఆరోగ్య ఆర్థో పెడిక్ హాస్పటల్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ గుండా సుదీర్ సేవలు అందిస్తారని తెలిపారు .అలాగే ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. వివరాలకు...డాక్టర్ ఎస్.నూకరాజు గారిని (92472 61517 & 93984 19288) ఫోన్ నంబర్ లలో సంప్రదించవచ్చు అన్నారు.

# విద్యుత్ ఫిర్యాదుల పరిష్కారానికీ కాలపరిమితి

సేవా లోపాలపై ప్రశ్నించండి ... పరిహారం పొందండి ... ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు - సీజీఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ బిసత్యనారాయణ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** విద్యుత్ ఫిర్యాదులు కాలపరిమితిలోగా పరిష్కారం కాకపోతే వినియోగదారులకు విద్యుత్ శాఖ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్‌పర్సన్ బి.సత్యనారాయణ స్పష్టం చేశారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో నెహ్రూ యువ కేంద్రం, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల వినియోగదారుల మండలి సహకారంతో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్)- ప్రయోజనాలు' అంశంపై శనివారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యుత్ సేవల సిటిజన్ ఛార్టర్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి సేవా లోపం ఉన్నా సీజీఆర్ఎఫ్‌కు వ్యక్తిగతంగా, వాట్సప్ నెం. 94936 81912కు, chrper@apeasternpower.com కు ఈ మెయిల్, పోస్టు ద్వారా లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యుత్ సమస్యలున్న వినియోగదారులు www.apspdcl.in/CGRF1/ వెబ్‌సైట్‌ను సందర్శించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఫిర్యాదు చేయడానికి ఎటువంటి రుసుం లేదని, న్యాయవాది అక్కరలేదన్నారు. సమస్యలున్న వినియోగదారులు సమస్య ఉత్పన్నమైన నాటి నుంచి రెండేళ్లలోపు నిర్దేశిత దరఖాస్తులో వ్రాతపూర్వకంగా సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని, 60 రోజుల్లోపు తీర్పు వెలువడుతుందన్నారు. అయితే దీనికి ముందు 1912కు, క్షేత్ర స్థాయి విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసి తిరుగు రశీదులు పొందాలని సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. సదస్సులో స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి ఇరువర్గాలను విచారిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరక్టర్ గౌరీ మహేశ్వరరావు, సీజీఆర్ఎఫ్ సభ్యులు షైక్ బాబర్, వి.మురళీకృష్ణ, సమాచార హక్కు ఉద్యమకర్తలు కె.శ్రీరామకిషోర్, ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.వి.రామరెడ్డి, శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షులు డి.నూకఅప్పారావు, సదస్సు పి.శివశంకర్, సమన్వయకర్త శరడగం శ్రీనువాసరావు (డాన్), కాండ్రేగుల సత్యనారాయణ (ఎఫ్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల వెల్లువవ్యక్తిగత విద్యుత్ కనక్షన్లు, బహుళ అంతస్తుల్లోని ప్యానల్ బోర్డుల ఏర్పాటు, కొత్త విద్యుత్ సర్వీస్ కనక్షన్ల దరఖాస్తులను కారణాలను తెలియ జేయకుండా తిరస్కరించడం, విద్యుత్ బిల్లింగ్‌లో లోపాలు, కేటగిరీ మార్పు, సరఫరా పునరుద్ధరణ, కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో జాప్యం, విద్యుత్ ఓల్టేజీ హెచ్చుతగ్గులు, మీటర్ల, సేవల్లో లోపాలు తదితర విద్యుత్ సమస్యలపై లిఖితపూర్వక విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేశారు.

# మండల కేంద్రంలో సిపిఎం నాయకులు పర్యటన



**కే.కొటపాడు, (విశాఖ సమాచారమ్):-** మండల గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రసందర్భంగా కే. కోటపాడు లో పర్యటించడం జరిగింది. బుడగ జంగాల కాలనీలో రోడ్డుకు ఇరువైపులా చెత్త నిండు ఉండడం వలన మురుకు నీరు నిలువ ఉండుట వలన దోమల ఎక్కువగా ఉన్నాయని ఆ కాలనీ చివరి భాగమును ప్రాథమిక పాఠశాల అంగన్వాడి భవనం స్కూల్ చిన్నపిల్లలు ఆరోగ్యానికి ఇబ్బందిగా ఉంటుందని కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు, అంతేకాకుండా విద్యుత్ బిల్లులు 400 నుండి 2000 రూపాయలు 900 రూపాయల పైన విద్యుత్తు చార్జీలు భారాలు పడుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం మీద బాదుడే బాధని కార్యక్రమం నిరసనగా రాష్ట్రమంతా చేపట్టిందని. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి బాదుడు బాదుడిగా ఉందని, పెరిగింది నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని, సామాన్య ప్రజలు బతకడానికి ఇబ్బందిగా పడుతున్నారని ఆయన ధరలు తగ్గించాలని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కె కోటపాడు రామాలయం వద్ద మూడు అంగన్వాడి సెంటర్లలో మురికినీరు నిలువ ఉండుట వలన, అంగన్వాడీ పిల్లలకు మరియు అక్కడ నివసిస్తున్న ప్రజలకు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు మలేరియా టైఫాయిడ్ జ్వరాలు బారిన పడుతున్నారని, వెంటనే కాలు వు లు శుభ్రపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, సచివాలయ పంచాయితీ కార్యదర్శి గారు దోమల భారీ నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనిఆ న్నారు. పూసల వీధి, శ్రీకృష్ణుడు గుడి దగ్గర, పది కుటుంబాల వారికి మంచి నీళ్లు రావడం లేదని,రెల్లి వీధి, విశ్వబ్రాహ్మణ చిన్న వీధి, మంచినీరు కొళాయిలు సరిగా రావడం లేదని, ఎస్సీ కాలనీలో వీధిలైట్లు గత మూడు నెలల నుండి వెలుగుటలేదని కాలనీవాసులు అన్నారు, ఈ ప్రభుత్వం 60 సంవత్సరాలునిండిన వారికి వికలాంగులకు, చేతి వృత్తి దారులకు పింఛన్లు వెంటనే ఇవ్వాలని, బుడగ జంగాల కాలనీలో రెండు కుటుంబాలకు ఇళ్ల స్థలం ఇల్లు ఇవ్వాలని, వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల నాయకులు ఎర్రదేముడు, వ నము సూర్యనారాయణ మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు 35 కోట్లు బకాయిలు వెంటనే ఇవ్వాలని, జీడి పిక్కలు కేజీ రూ.200 రైతు భరోసా కేంద్రాల ద్వారాకొనుగోలు చేయాలని ,ఈ సమస్యలపై సోమవారం 24వ తేదీన ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు, కార్యక్రమంలో అప్పారావు, శ్రీ శ్రీ రాములు, పైడితల్లమ్మ, కోటి, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబ జోన్ కమిటీ ప్రజా చైతన్య యాత్రలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు పూర్ణ మార్కెట్ కళ్ళు పాకలు ప్రాంతంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేలో పాల్గొన్న జోన్ కన్వీనర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ కల్లుపాకలు ప్రాంతంలో దాదాపు 80 నుంచి 90 శాతం మందికి సొంత ఇల్లు లేవని ప్రభుత్వం ప్రకటించిన ఏదో ఒక పథకం పై ఇల్ల కొరకు దరఖాస్తు పెట్టుకొని డబ్బులు కట్టి ఇల్లు మంజూరు కాక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారు ఉన్నారని తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉండే వాళ్ళు రోజు కూలీలు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ నెలకు కేవలం 8 వేల నుంచి 10 వేల రూపాయలు మాత్రమే సంపాదన కలిగిన కుటుంబాలని అన్నారు. ఈ సంపాదనతో ఇంటి అద్దె పిల్లల స్కూలు ఫీజులు ఆసుపత్రి ఖర్చులు కరెంటు బిల్లులు నిత్యవసర వస్తువులు వంటి ఖర్చులు వారిని అప్పులు పాలు చేస్తున్నాయని ఇదే అదునుగా వడ్డీ వ్యాపారస్తులు వారిని పీడించి తింటున్నారని అన్నారు. ఈ సర్వేలో సేకరించిన వివరాలతో సంబంధిత అధికారులకు బాధితులచే దరఖాస్తులు పెట్టిస్తామని ప్రభుత్వం వెంటనే వీటిని పరిగణంలోకి తీసుకొని సమస్యలను పరిష్కారం చేయాలని లేనియెడల బాధితులతో కలిసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు కర్రీ చంద్రశేఖర్, కే సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## 258 కేజీల గంజాయితో ఉన్న
# రెండు కార్లు స్వాధీనం



**సాలూరు (విశాఖ సమాచారమ్):** సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలం మాతమూరు పంచాయతీ గొంగడ వలస గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ సిక్స్ లైన్స్ హైవేలో అనుమాన స్పదముగా ఆగిఉన్న రెండు కార్లు పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ చెకింగ్ చేయగా వాటిలో గంజాయి ఉన్నట్టు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని రెండు కార్లు సీజ్ చేసినట్టు సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ తెలియజేశారు. రిజిస్ట్రేషన్ నెంబర్ ఏపీ 04 ఏవి 0459 కారులో 107 ప్యాకెట్లు గుర్తించి 217 కేజీల 665 గ్రాములు ఉన్నట్టు తెలియజేశారు. రెండవ కార్లో 27 ప్యాకెట్లు 40 కేజీల 570 గ్రాములు గంజాయి ఉన్నట్టు మారుతి ఎలెక్ట్ 800 కారు రిజిస్ట్రేషన్ నెంబర్ ఏపీ 31 టీజే 4853 కారు సీజ్ చేసినట్టు తెలియజేశారు. మొత్తం 134 ప్యాకెట్స్ 258 కేజీల 235 గ్రాములు గంజాయి వాటి విలువ 25 లక్షల 80 వేల రూపాయలు ఉంటుందని సిఐ పి రామకృష్ణ తెలియజేశారు. మాతుమూరు, గురువు నాయుడుపేట వీఆర్వోలు పిలిపించి వారి సమక్షంలో సీజ్ చేసినట్టు తెలిపారు. పోలీస్ వారు వెళ్లేసరికి కార్లు వదిలి వారు పరారైనట్టుగా తెలియజేశారు. సీఐ రామకృష్ణ మాట్లాడుతూ జనవరి నెలలో 670 కేజీలు గంజా, ఫిబ్రవరి నెలలో 15 కేజీలు గంజా, మార్చి నెలలో 288 కేజీలు గంజా ఇప్పటివరకు సీజ్ చేసినట్టు తెలియజేశారు.

# కామ్రేడ్ నాగులపల్లి సత్యనారాయణ విగ్రహావిష్కరణ



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామంలో స్వర్గీయ నాగులపల్లి సత్యనారాయణ సంతాప సభ, విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, కమ్యూనిస్టు, రైతు సంఘాల నాయకులు, ప్రముఖులు పాల్గొని విగ్రహం ఆవిష్కరించారు. ఈ సంతాప సభలో తాతయ్య బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు విప్లవ ఉద్యమ నాయకులు, ప్రజల పక్షపాతి, కీ. శే కామ్రేడ్ నాగులపల్లి సత్యనారాయణ నాలుగు దశాబ్దాల పాటు జిల్లాలో ఏజెన్సీ, మైదాన, ప్రాంతాల్లో కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలను, వ్యవసాయ కూలీ కార్మిక ఉద్యమంలోని పీడిత ప్రజల కోసం కృషి చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచి పోయాయన్నారు. రాజాం గ్రామ సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేశారు. మంచికి మారుపేరుగా నిలిచి, పేద ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని ఆకస్మికంగా దైవసన్నిధికి చేరిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. శ్రద్ధాంజలి సభకు నేడు జిల్లాల నలుమూలల నుండి కమ్యూనిస్ట్, రైతు సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తరలి వచ్చి నివాళులు అర్పించారు.

# రేబాక గూడుమ్మకి ప్రత్యేక పూజలు

గురు స్వామి ప్రదీప్ శర్మ

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** నక్కపల్లి మండలం రేబాక గ్రామంలోని గూడుపమ్మ తల్లిని శనివారం కాకినాడకు చెందిన ప్రముఖ వేద పండితుడు గురుస్వామి ప్రదీప్ శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. దర్శనం అనంతరం ప్రదీప్ శర్మను సత్కరించి, అమ్మవారి జ్ఞాపికను తీర్థ ప్రసాదాలను ఆలయ ధర్మకర్త శ్రీహరి రాజు అందజేశారు.

## నూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండుగకు పూర్తి సహకారం అందించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం విశాఖ జిల్లా కలెక్టర్, ప్రస్తుత జీవిఎంసి ఇంచార్జ్ కమిషనర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాదు ను శనివారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపలి రాంబాబు, పండగ ప్రత్యేక అధికారిని కే శోభారాణి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ ఏడాది నూకాలమ్మ పండగ రాష్ట్ర పండుగ గా ప్రకటించిన సందర్భంగా అమ్మవారి జాతరకు, కొత్త అమావాస్యకు ఆలయానికి కార్పొరేషన్ ద్వారా పూర్తి సహాయ సహకారం ఆ శాఖ ద్వారా అందించాలని వినతి పత్రం సమర్పించారు, విశాఖ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలియజేశారు.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 23-3-2025


## చిన్నారుల్లో 'తియ్యని' బాధ

పేరులో తియ్యదనం దాచుకున్న మహమ్మారి మధుమేహం. ఇది పెద్దలనే కాదు.. చిన్నారులనూ వదలని పరిస్థితి. పుట్టుకతోనే తోడుగా వచ్చి జీవించినంత కాలం వేధిస్తోంది. అందరిలా జీవించాలంటే రోజూ సూదిపోటుతో ఇన్సులిన్ మందు వేసుకోవడం తప్పనిసరి. అల్లారుముద్దుగా పెంచుకున్న కన్నబిడ్డలను తల్లిదండ్రులే స్వయంగా ఇంజెక్షన్ ద్వారా ఇన్సులిన్ ఇవ్వడం వారికీ నరకంతో సమానం. ఇలాంటి బాధితుల సంఖ్య సమాజంలో రోజురోజుకూ పెరుగుతోంది. సుగర్ వ్యాధి బారిన పడకుండా ఒక్కొక్కరు ఒక్కో ఆరోగ్య సూత్రాన్ని పాటిస్తుంటారు. ఒకరు రైస్ తినకూడదంటారు.. ఇంకొకరు నడక మంచిదంటారు.. ఒక వయసు వచ్చిన తర్వాత వ్యాధి బారిన పడటం ఒక ఎత్తయితే, రాకుండా జాగ్రత్త పడటం ఇంకొక ఎత్తు. మరి పుట్టుకతోనే ఈ వ్యాధి తోడుగా వస్తే. ఆ పిల్లల జీవితం నరకప్రాయం. ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకుంటే తప్ప బతకలేని పరిస్థితి తలుచుకుంటేనే ఒళ్లు జలదరిస్తుంది. శరీరంలోని క్లోమగ్రంధిలో ఇన్సులిన్ హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. అయితే కొన్ని కారణాల వల్ల ఈ గ్రంధిలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే కణాలను(బీటా కణాలు) వ్యక్తుల రోగనిరోధక వ్యవస్థ నాశనం చేస్తుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. దీన్ని టైప్ - 1 మధుమేహం(డయాబెటిస్) అంటారు. సాధారణంగా పిల్లలు, యువకుల్లో ఈ పరిస్థితి కనిపిస్తుంది. కొన్నిసార్లు బీటా కణాలను రోగనిరోధక వ్యవస్థ నిర్వీర్యం చేయడం కాకుండా క్లోమగ్రంధికి ఏదైనా వ్యాధి సోకినప్పుడు లేదా గాయం అయినప్పుడు బీటా కణాలు నిర్వీర్యం అవుతాయి.

దీనిబారిన పడిన వారికి క్రమం తప్పకుండా ఇన్సులిన్‌ను ఇంజెక్షన్ చేయాల్సి ఉంటుంది. ఇది కొంత మందికి జన్యుపరంగా కూడా రావచ్చు. మరికొంత మందికి పలు రకాల వైరల్ వ్యాధులు, ఇతర ప్రమాదకర అనారోగ్యాల కారణంగా కూడా ఈ పరిస్థితి ఎదురవ్వొచ్చు. అంతేకానీ ఆహారం, జీవనశైలి అలవాట్లు టైప్ - 1 డయాబెటిస్‌కు కారణం కావు. ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్సతో పాటు ఇన్సులిన్‌ను ఉచితంగా అందించాల్సి ఉంది. అయితే ప్రభుత్వాసుపత్రులకు అరకొరగా ఇన్సులిన్ సరఫారాచేస్తున్నారు. ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీల్లో ఇన్సులిన్ అందుబాటులో ఉండటం లేదు. దీంతో మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయడం పేదలకు భారంగా మారింది. ఒక్కో చిన్నారికి వ్యాధి తీవ్రతను బట్టి నెలకు రెండు నుంచి నాలుగు ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరం.

మెడికల్‌షాపుల్లో ఒక్కో ఇన్సులిన్ ఖరీదు రూ.180 వరకు ఉంటోంది. ఈ మేరకు ప్రతి చిన్నారికి నెలకు రూ.600 నుంచి రూ.800 వరకు ఖర్చు చేస్తున్నారు. ఆధునిక వైద్యవిధానాల మేరకు కొందరు నొప్పి తక్కువగా ఉండే ఇన్సులిన్ పెన్నుల ద్వారా ఇంజెక్షన్ చేస్తున్నారు. వీటి ఖరీదు సాధారణ ఇన్సులిన్‌తో పోలిస్తే రెట్టింపుగా ఉంటుంది.

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 9 కోట్లకు పైగా జనాభా ఉండగా.. ఇందులో 20 శాతం వరకు మధుమేహ బాధితులున్నారు. వీరిలో 90 శాతానికి పైగా టైప్ - 2 వారే. ఇన్సులిన్ మీద ఆధారపడి జీవించే టైప్ - 1 బాధితులు 10 శాతం వరకు ఉంటారు. కోవిడ్ అనంతరం టైప్ - 1 డయాబెటిస్ రోగుల సంఖ్య పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. గతంలో ఈ తరహా డయాబెటిస్ రోగులు 5 శాతం ఉండగా ఇప్పుడు 10శాతానికి చేరుకుంది. కోవిడ్ వైరస్ నేరుగా బీటా కణాలపై దాడి చేయడమే ఇందుకు కారణం. ఈ కారణంగా కోవిడ్‌కు గురైన వారికి జన్మించే పిల్లల్లో టైప్ - 1 డయాబెటీస్ ఎక్కువగా కనిపిస్తోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నపిల్లల్లో వచ్చే టైప్ - 1 డయాబెటిస్‌కు ఇప్పటివరకు ఇన్సులిన్ చికిత్స మాత్రమే అందుబాటులో ఉంది. ఏరకం డయాబెటిస్ అయినా జీవితమంతా మందులు వాడాల్సిందే. దీనిపై ఎన్నో ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రయోగాలు విజయవంతమై మధుమేహరహిత సమాజం వస్తుందని ఆశిద్దాం.

## పంచాంగం

ఆదివారం 23-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిరుతువు
ఫాల్గుణ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. నవమి తె. 5.23 |
| నక్షత్రం | : పూర్వాషాఢ తె. 4.18 |
| వర్జ్యం | : ప. 1.21 ల 3.01 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫొటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
vspnews4@gmail.com
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# నాటి అమర వీరులు - నేటి యువతరానికి దారి దీపాలు

## (23 మార్చి "భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు అమరత్వం పొందిన దినం" సందర్భంగా)



ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, అందరికీ వందనాలు. 1858 నుంచి 1947 వరకు బ్రిటీష్ వన్య పాలకుల పాలనలో ఎందరో మహానుభావులు స్వేచ్ఛ కోసం పిడికిలి బిగించి పోరాడి తుదకు ప్రాణాలు సహితం అర్పించారు. భరతమాత దాస్య శృంఖలాలను ఛేదించి స్వేచ్ఛను సమకూర్చే మహాయజ్ఞంలో ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశ భక్తులు ఎందరో. అలాంటి అమరుల జాబితాలో మహాత్మాగాంధీతో మొదలు అసంఖ్యాక యోధులు ఎనలేని పోరాట పటిమ ప్రదర్శించి తెల్ల తోలు పాలకుల గుణడెల్లో గుబులు పుట్టించారు. ఆ జాబితాలో అమరులైన ప్రముఖులుగా భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు యువ త్రయం ముందు వరుసలో ఉంటారు.

**ఎందరో అమరులు - అందరికీ వందనాలు:**

23 మార్చి 1931న అపర దేశ భక్తులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు త్రయం దేశ సేవలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను ఉరికంబం ఎక్కించిన రోజుగా దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చెరగని ముద్రను వేసింది. 23 మార్చి షహీదా దివస్ లేదా అమరుల దినంతో పాటు ఇతర భరతమాత ముద్దు బిడ్డలు ప్రాణాలర్పించిన 30 జనవరిని మహాత్మాగాంధి వర్ధంతి, మే 19న అస్సాం అమరవీరుల దినం, 13 జూలైన కాశ్మీర్ అమరవీరుల దినం, 21 అక్టోబర్‌న పోలీస్ అమరవీరుల దినం, 17 నవంబర్‌న ఒరిస్సాలో లాలా లజపతిరాయి రాయ్ వర్ధంతి, 19 నవంబర్‌న ఝాన్సీ లక్ష్మీభాయ్ జన్మదినం, 24 నవంబర్‌న సిక్కు గురు తేగ్ బహదూర్ వర్ధంతి లాంటి పలు అమరవీరుల జ్ఞాపకార్థ కార్యక్రమాలు నిర్వహించడం భారత దేశవ్యాప్తంగా జరుగుతున్నది.

**దేశ సేవలో అమరత్వం పొందిన యోధులు:**

దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్న యువకులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్ తాపర్, శివరామ్ రాజ్‌గురు త్రయం "హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులుగా స్వాతంత్ర్య ఉద్యమ కెరటాల వలె ఎగిసిపడి బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ యువ విప్లవ జ్యోతులుగా వెలుగొందారు. లాలా లజపతిరాయి మరణానికి స్పందనగా నాటి బ్రిటీష్ అధికారి జె పి సార్స్‌ను చంపారనే అభియోగాల మీద ఈ ముగ్గురు యువకులను అరెస్టు చేసి "లాహెూర్ కాన్స్పరసీ కేసు"ను కొనసాగించిన బ్రిటీష్ వలస పాలకులు ఈ యువ త్రయానికి ఉరి శిక్ష విధించడం జరిగింది. అంతర్జాతీయ పౌర సమాజం క్షమాభిక్ష పెట్టాలని వేడుకున్నప్పటికీ కక్ష పూరితంగా వలస పాలకులు 23 మార్చి 1931న ఈ ముగ్గురిని ఉరి తీయడం జరిగింది. భగత్ సింగ్ త్రయం 08 ఏప్రిల్ 1929న ఇంక్విలాబ్ జిందాబాద్? అని నినదిస్తూ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీపై బాంబులు విసరడంతో కేసును నమోదు చేసి లాహెూర్ జైల్‌లో ఉరి శిక్ష అమలు చేసారు. దేశవాసుల అశ్రునయనాల మధ్య వారి పార్థివ దేహాలను సుట్లజ్ నదీ తీరాన దహన సంస్కారాలునచేయడం జరిగింది. ఈ ముగ్గురు అగ్గి రవ్వలు చూపిన తెగువ, దేశభక్తి, అంకితభావం, త్యాగగుణం, ధైర్య సాహసాలు నేటి భారతీయ యువతకు దారి దీపాలుగా నిలుస్తున్నాయి. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారు అందించిన స్వాతంత్ర్యాన్ని భాధ్యతాయుతంగా అనుభవిస్తూ దేశ అభ్యున్నతికి సమిధలుగా మారాలని కోరుకుందాం.

భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ 23 మార్చిన వారి చిత్రపటాలకు నివాళులు అర్పించడం, విద్యాలయాల్లో అవగాహనలు, ప్రజలను చైతన్యపరచడం, దేశభక్తి కేంద్రంగా ర్యాలీలు నిర్వహించడం, వారి జీవిత చరిత్రకు సంబంధించిన సినిమాల ప్రదర్శనలు, రక్తదాన శిబిరాలు, క్యాండిల్ లైట్ ర్యాలీలు, కవితా పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహించి వారి రుణం తీర్చుకుందాం. మహానుభావుల త్యాగాలకు ప్రతిఫలం ఈ స్వతంత్రం, మన కర్తవ్యాలను నిర్వహిద్దాం. స్వేచ్ఛ ఉచితంగా రాలేదు, ప్రాణ త్యాగం చేసిన వారికి సదా రుణపడి ఉందాం. అమరవీరులా ఎన్నడు మన హృదయాల్లో జీవించే ఉంటారు. నేటి యువభారతానికి ఉజ్వల యువ కెరటాలైన భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు త్రయానికి ఘన నివాళులు అర్పిద్దాం.

# ఎవరు జర్నలిస్టులు?




తెలంగాణ చట్టసభలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరు జర్నలిస్టులు? అనే ప్రశ్నను లేవనెత్తారు. ఈ అంశంపై అవసరమైతే ఒకరోజు చర్చ జరగాలని కోరారు. జర్నలిస్టు సంఘాలను కూడా ఇందులో భాగస్వాములను చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో ప్రస్తావించినప్పటికీ జర్నలిజాన్ని రక్షించుకునేందుకు, జర్నలిస్టును కాపాడుకునేందుకు ఈ చర్చ తోడ్పడుతుందనే ఉద్దేశంతో మా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాం.

మీడియాలో వస్తున్న మార్పులు, సమాజ అభివృద్ధికి తోడ్పడేందుకు వీలుగా ఉండేందుకు, పెడదారులు పట్టకుండా చూసేందుకు 1952 లో నాటి భారత ప్రభుత్వం జస్టిస్ రాజ్యాధ్యక్ష నేతృత్వంలో ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేసింది. అ కమిషన్ సిఫార్సు లకు అనుగుణంగా అనంతర కాలంలో 1955లో వర్కింగ్ జర్నలిస్టుల చట్టం అమల్లోకి వచ్చింది. 1958లో పత్రికారంగంలో పనిచేసే వారి కోసం వేతనాల చెల్లింపు చట్టం రూపుదిద్దుకుంది. దేశంలోని పత్రికా రంగంలో పని చేసే వారందరికీ ఈ చట్టాలు శిరోధార్యాలు గా భాసిల్లాయి.

వర్కింగ్ జర్నలిస్టుల చట్టంలోనే ఎవరు జర్నలిస్టు, ఎవరు నాన్ జర్నలిస్టు అనే విభజన వారు చేసే పనిని బట్టి నిర్ణయిస్తూ నిర్వచించారు. ఈ రంగంలో పనిచేసే వారి జీతనాతాలు, ఇతర సదుపాయాలు తదితర అంశాలన్నింటినీ పరిశీలించి నిర్ణయించేందుకు వేజ్ బోర్డులను ఏర్పాటు చేశారు. పార్లమెంటు ఆమోదించిన వేజ్ బోర్డులను అమలు చేసే బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పై ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్రికా యజమానులు, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, ప్రభుత్వ అధికారులతో కూడిన త్రైపాక్షిక కమిటీల ద్వారా ఈ వేజ్ బోర్డు సిఫారసులను అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించారు.

పత్రికారంగ సంతులనం దెబ్బతినకుండా సజావుగా సాగేందుకు వీలుగా ఈ వేజ్ బోర్డులు సమగ్రంగా ఉండేందుకు పత్రికా యాజమాన్య ప్రతినిధులు, జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల ప్రతినిధులు, అధికారులతో భారత ప్రభుత్వం వేజ్ బోర్డు ఏర్పాటు చేస్తుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి ఆయా రాష్ట్రాలలోని పరిస్థితులను అధ్యయనం చేసిన అనంతరం వేజ్ బోర్డు తన సిఫారసులను రూపొందిస్తుంది. పత్రికా రంగంలోని భాగస్వామ్య పక్షాలన్నీ తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశం ఉంటుంది. లిఖితపూర్వకంగా తమ ప్రతిపాదనలను కూడా వేజ్ బోర్డు ముందు ఉంచవచ్చు. ఈ అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం వేజ్ బోర్డు సిఫారసులను తయారు చేస్తుంది. తయారు చేసిన సిఫారసులను పార్లమెంటు ఆమోదం పొందిన తరువాతనే చట్టరూపం దాలుస్తాయి.

పత్రికా రంగాన్ని ఒక క్రమ పద్ధతిలో నిర్వహించేందుకు సమాజ పురోభివృద్ధిలో జర్నలిస్టు లను భాగస్వాములను చేసేందుకు రూపొందించిన ఈ ఏర్పాటు వాస్తవంలో ఏ విధంగా అమలవుతోందో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. స్వాతంత్రోద్యమ కాలంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో జర్నలిస్టులు అగ్రభాగాన నిలిచారు. అనంతర కాలంలో దేశం అభివృద్ధి పదంలో ముందుకు సాగేందుకు తమ వంతు కర్తవ్యాన్ని దీక్షతో నిర్వర్తించారు. ఆ దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి కొరబడడానికి కారణాలేమిటి అనేది ఇప్పటికయినా సమగ్రంగా చర్చించాల్చిన అవసరం ఉంది. గతంలో పరిమితమైన ప్రచురణ కేంద్రాలే ఉన్నప్పటికీ అపరిమితమైన ప్రజాదరణ పొందిన పత్రికారంగం మసకబారడానికి దారి తీసిన పరిస్థితులేమిటి, అందుకు బాధ్యులెవరు అనే విషయంపై చర్చ జరగాలి.

1980 తరువాత మీడియా రంగంలో అనేక మార్పులు వచ్చాయి. యజమానుల ధోరణి, ప్రభుత్వ వైఖరి మారాయి. యాజమాన్యాలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని బహుళ ప్రచురణ కేంద్రాలను ప్రారంభించారు. సమాజ సంక్షేమాన్ని మించి వ్యాపార ధోరణి విస్తరించింది. అధికారంలో ఉండే రాజకీయ పక్షాలు తమ స్వప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని క్రమంగా యాజమాన్యాలకు వంతపలికే స్థితికి వెళ్ళిపోయాయి. ఫలితంగా పత్రికా రంగంలో పెను మార్పులు వచ్చాయి. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టు ల ఉద్యోగ భద్రత కొరవడి కాంట్రాక్టు పద్ధతితో పాటు రకరకాల పద్ధతులు ప్రవేశించాయి. చట్టబద్ధంగా యాజమాన్యాల నుంచి జీతనాతాలు, ఇతర సదుపాయాలు పొందే స్థితి పోయింది. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల మధ్య ఐక్యత అంతరించింది. ప్రభుత్వాల ప్రాపకంతో జర్నలిస్టులు కొద్దిపాటి సదుపాయాలు పొందే ప్రయత్నాలు మొదలయ్యాయి. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా కార్డులు, బస్సు పాస్ సదుపాయం ఆ కోవలోకి వచ్చేవే. తమ ఇతర వ్యాపారాల విస్తరణకు, లాభార్జనకు పెద్దపీట వేసిన యాజమాన్యాలు, తమ విధానాల ప్రచారానికి మీడియాని వినియోగించుకోవాలనుకునే ప్రభుత్వాలు పరస్పరం సహకరించుకొనే ధోరణి పెరిగి పోయింది. తమ స్వప్రయోజనాలను కాపాడు కునే క్రమంలో యాజమాన్యాలు, ప్రభుత్వాలు పత్రికా రంగ అభివృద్ధికి రూపొందించుకున్న చట్టాల అమలు పక్కన పెట్టేశాయి. ప్రభుత్వాలే చట్టాల అమలును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నాయి. ఫలితంగా మీడియాలో అభద్రతా భావం పెరిగింది. పలు అవ లక్షణాలు ప్రవేశించాయి.

ఈకాలంలో పత్రికారంగానికి జతగా బ్రాడ్ కాస్ట్ మీడియా విస్తరించింది. డిజిటల్ మీడియా రంగ ప్రవేశంతో సోషల్ మీడియా మరింతగా పెరిగింది. రాజ్యాంగంలో పేర్కొన్న పౌరులకు ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ తప్ప జర్నలిస్టులకు ఎటువంటి ప్రత్యేకమైన హక్కులు లేవు. సోషల్ మీడియా రంగ ప్రవేశం తర్వాత కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ కొన్ని నియమ నిబంధనలను రూపొందించింది. అవి ఈ రంగంలో పనిచేసే వారికి ప్రయోజనం కలిగించేవి కాదు, కేవలం అదుపు చేయడానికి ఉద్దేశించినవే.

కార్పొరేట్ శక్తులు వ్యాపార వర్గాలు రాజకీయ పార్టీలు రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తులు సోషల్ మీడియాను తమ అవసరాలకు, ప్రచారానికి విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. తమ స్వప్రయోజనాలే లక్ష్యంగా పెట్టుకొని చేస్తున్న ప్రచారం కారణంగా సోషల్ మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించటం లేదనే అపప్రద మోసే స్థితికి వెళ్ళిపోతోంది.

మీడియా రంగాన్ని మరింత సమర్థంగా, విశ్వసనీయంగా వినియోగించుకునేందుకు, దేశ పురోభివృద్ధికి బాటలు వేసేందుకు బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా పత్రికారంగానికున్న రెండు చట్టాలను రద్దుల బాటలో చేర్చింది. జస్టిస్ గురుభక్షు మఠీజియా వేతన బోర్డు సిఫార్సుల అమలు కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం ఎంత మాత్రం పట్టించుకోలేదు. జర్నలిజం ఇతర పరిశ్రమలతో, వ్యాపారాలతో పోల్చదగినది కాదని, ఇది ప్రత్యేకమైన వృత్తి, విలక్షణమైనది కనుక ఈ రంగానికి ఉన్న చట్టాలను రద్దు చేయాల్సిన అవసరం లేదని చేసిన వ్యాఖ్యలు పెడచెవిన పెట్టింది.

కొంతకాలం జర్నలిస్టుగా పనిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ విషయాలు తెలియనివి కావు. ఈ పరిస్థితులన్నిటి నేపథ్యంలో జర్నలిజం వృత్తిగా కొనసాగేందుకు, జర్నలిస్టు లను రక్షించేందుకు వీలుగా తెలంగాణ చట్టసభ చర్చించాలని మేము కోరుకుంటున్నాం. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపినందుకు అభినందనలు తెలియజేస్తున్నాం.

మీడియాలో కొందరు వాడుతున్న భాష పట్ల జర్నలిస్టులుగా మేం కూడా ఆవేదన చెందుతున్నాం. రాజకీయ నాయకుల ప్రోద్భలం కారణంగానే ఇటువంటి భాష వినియోగిస్తున్నారనే విషయం మీకు తెలియంది కాదు.

రాష్ట్ర పరిధిలోని మొత్తం మీడియాను (ప్రింట్, బ్రాడ్ కాస్ట్, డిజిటల్, సోషల్ మీడియా) ఒకే చట్ట పరిధిలోకి తీసుకురావాలి. అందుకు గల అవకాశాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం మీడియా కమిషన్ ను నియమించాలి. తెలంగాణ పరిధిలో గల వివిధ మీడియాల సంస్థల పరిస్థితిని స్థితిగతులను అధ్యయనం చేసి ఆ కమిషన్ నివేదికను రూపొందించాలి.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో 1952లో తొలి ప్రెస్ కమిషన్ ఏర్పాటు అయింది. ఆనాడు ఉన్న మీడియా పరిస్థితిని అధ్యయనం చేసి ప్రతిపాదించిన సిఫారసుల కారణంగానే భారత మీడియా క్రమ పద్ధతిలో ముందుకు సాగటం సాధ్యమైంది. నేడు ఉన్న పరిస్థితులను, మీడియా వ్యవహార సరళిని అధ్యయనం చేసి అందుకు తగిన సిఫారసులు ప్రతిపాదించాలి. స్వయంగా ముఖ్యమంత్రి ఈ విషయంలో చొరవ చేయడం వల్ల తెలంగాణలో మీడియా కమిషన్ ఏర్పాటు చేస్తే దేశంలోనే అది పెద్ద సంచలనం అవుతుంది. మీడియాలో సంస్కరణలకు బాటలు వేసినట్టు అవుతుంది. ముఖ్యమంత్రి చట్టసభలో చేసిన ప్రసంగం వృధాగా పోకుండా సరైన కార్యాచరణ దిశగా సాగుతుందని ఆశిస్తున్నాం.

-నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ ( ఎన్ఏజె)

# ఆత్మస్థయిర్యమే ఒత్తిడికి మందు



పరిమితమైన ఒత్తిడి మంచిదే! కానీ ఒత్తిడి దీర్ఘ కాలం ఉంటే మెదడు చురుకుదనం, జ్ఞాపక శక్తిని కోల్పోతుంది. తక్కువ స్థాయిలోని ఒత్తిడి ప్రారంభంలోని ఒత్తిడి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఒత్తిడివల్ల సమస్యలను అర్థం చేసుకోవడం దానికి పరిష్కారాన్ని అనేక కోణాల్లో విశ్లేషించడం తగిన పరిష్కారమార్గం ఎంచుకోవడం సాధ్యమవుతుంది. ఒత్తిడి ఎదురయినపుడు మనిషి సమాధానాలు చాలా సూటిగా వాడిగా వేడిగా ఉండడం గమనించే ఉంటారు. గదిలో పెట్టి కొడితే పిల్లికూడా తిరగబడుతుందనేది సామెత. ఆ తిరుగుబాటు శక్తియుక్తుల్ని ఒత్తిడివల్ల విడుదలయ్యే హార్మోన్లు కలిగి స్తాయి. అలాంటి చురుకుదనం ఒత్తిడివల్లే సాధ్యం.

సమస్యలు లేని మనిషి ఉండడు. సమస్యలకు స్పందించే తీరును బట్టే మనిషి జీవితం ఉంటుంది. అనుకోకుండా దాంపత్య జీవితంలో సమస్యలు తలెత్తినా ఆత్మీయులు మరణించినా లేదా ఉద్యోగం హఠాత్తుగా కోల్పోయినా ఇతర కష్టాలు ఎదురయినా మనసు అల్ల కల్లోలమయి కష్టపడుతుంది. మనసుపడేకష్టం జీవితాన్ని మారు స్తుంది. తక్షణ సమస్యల వల్ల పరిమితమయిన ఒత్తిడి కలిగి అది తీరాక మాయమవుతుంది. భవిష్యత్‌ను గురించి అనవసరంగా భయపడుతూ లేనిపోనివి ఊహించుకుని ఆందోళన చెందుతూ ఉం డడంవల్ల కలిగేది ప్రమాదకరమయినది. అలాంటి ఒత్తిడి కలిగినపుడు మంచిపద్ధతుల్లో దాన్ని జయించడానికి ప్రయత్నించాలి. అంతేగాని దాన్నుంచి తప్పించుకోవడానికి కొందరు తాగడం ఇతరత్రా వ్యసనాలకు గురవుతుంటారు. అది ఒత్తిడిని తగ్గించక పోగా మరింతగా పెంచుతుందని గ్రహించాలి. కొన్నిరకాల ఒత్తిడు లను కొందరు చేతులారా తెచ్చుకుంటారు. అనవసరమయిన అప్పులుచేసి అది తీర్చేగడువును తలచుకుంటూ తీవ్రమయిన మానసిక ఒత్తిడికి లోనవుతారు. అలాగే ఒకచెడుపనిచేసి అది బయట పడుతుందోనని భయపడుతూ కొందరు ఒత్తిడికి లోనవుతారు. తమకు కలిగిన ఆడపిల్ల చిన్నగా ఉన్నపుడు పెద్దయ్యాక ఎలా డబ్బుతెచ్చి పెళ్లిచేయాలని సంవత్సరాల తరబడి మానసిక ఒత్తిడికి గురయ్యే పెద్ద మనుషులున్నారు. కొందరు చిన్నవాటిని పెద్దవిగా ఊహించుకుని ఒత్తిడికి గురవుతారు. ఇలాంటివాటివల్లే ఆరోగ్యం పాడవుతుంది.

మనుషులకు ఇబ్బందులు కలుగుతాయి. సమస్యలేర్పడతాయి. వీటిని మానసిక ధైర్యంతో ఎదుర్కోవాలి. వీటికి కారణం ఏదైనా ప్రభావం ఒకేలా ఉంటుంది. మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేవారు జీవితాన్ని కొత్తకోణం నుంచి చూడగలుగుతారు. గడ్డుపరిస్థితులనేవి సహజంగా వస్తుంటాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం తప్పించి మనంచేసేదేమీలేదు. ఎటువంటి కష్టాలను అనుభవించకుండా జీవించినవారికన్నా వాటిని ఎదుర్కొని అధిగమించినవారు విజేతలుగా నిలుస్తారు. వారికి భవిష్యత్తులో ఎలాంటి కష్టాలనయినా ఎదుర్కోగలిగిన గుండె నిబ్బరం, ఆత్మస్థయిర్యం కలుగుతుంది. ఇతరులను ఆదుకొనేగుణం అలవడుతుంది.

## చరిత్రలో ఈ రోజు (మార్చి 23)

**సంఘటనలు:**

1931 : భారత స్వాతంత్ర్యోద్యమంలో కృషి చేసిన భగత్ సింగ్ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరి తీయబడ్డారు. వారి మరణాలకు గుర్తుగా ఆ రోజు అమరవీరుల దినోత్సవంగా గుర్తిస్తారు.

1942 : రెండవ ప్రపంచ యుద్ధంలో హిందూ మహా సముద్రంలో అండమాన్ దీవులను జపనీయులు ఆక్రమించుకున్నారు.

1956 : ప్రపంచంలో మొదటి ఇస్లామిక్ రిపబ్లిక్ దేశంగా పాకిస్తాన్ అవతరించింది. (పాకిస్తాన్ గణతంత్ర దినోత్సవం)

**జననాలు:**

1749: పియర్ సైమన్ లాప్లేస్, ఫ్రెంచ్ గణిత శాస్త్రవేత్త, ఖగోళ శాస్త్రవేత్త.

1893: భారతదేశ ఆవిష్కర్త, ఇంజనీర్ జి.డి.నాయుడు

1909: సుంకర సత్యనారాయణ, పాటల రచయిత, నాటకాల రచయిత, బుర్ర కథ రచయిత,

1910: రామమనోహర్ లోహియా, సోషలిస్టు నాయకుడు, సిద్ధాంతకర్త

1923: షేక్ అయాజ్, ప్రసిద్ధ పాకిస్తానీ సింధీ కవి. సితార-ఎ-ఇంతియాజ్ పురస్కారగ్రహీత.

1934: కె.బి.కె.మోహన్ రాజు, సినిమా నేపథ్యగాయకుడు, ఆకాశవాణి, దూరదర్శన్ కళాకారుడు.

1950: వి.డి.రాజప్పన్, మలయాళ సినిమా హాస్యనటుడు.

1953: అశోక్ దాస్, భారతీయ అమెరికన్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** శనివారం నాతవరం లో ఎరుకుల కాలనీ అనుకొని ఉన్న శెట్టి వారి వీధిలో 8.3 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు తాండవ జలాశయం చైర్మన్ కరక సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని వి,నాగ శిరీష, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, డిసిసి2 చైర్ పర్సన్ పారుపల్లి దాసు, మండల యూత్ అధ్యక్షులు శెట్టిలోవ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, మండల పారిశ్రామిక విభాగ అధ్యక్షులు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు బిజెపి సీనియర్ నాయకులు గవిరెడ్డి త్రినాథ్, మండల ఐడి డిపి కన్వీనర్ శెట్టి గోపి, గ్రామ కమిటీ అధ్యక్షులు శెట్టి నానాజీ, సామర్ల అప్పారావు, టీడిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి కొండబాబు అంకమరెడ్డి చిన్నబ్బాయి, సామర్ల రామారావు, పిన్ని రెడ్డి శ్రీనివాసరావు తెలుగుదేశం కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక గవర పాలెం లో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో వేంచేసియున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల 202వ ఊంజల సేవ వైభవంగా జరిగిది.ఈ కార్యక్రమము దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే ఘనంగా నిర్వహించారు. ఈ ఉంజల్ సేవలో కర్రి వీర వెంకట సత్యనారాయణ (సతీష్) మోహన లక్ష్మీ లావణ్య దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .అతిథులుగా శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల వెంకట సత్యప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# Spoken English -8

@ Simple Conversation Between Doctor and Patient About Headache

#:Doctor: Hello! What can I do for you?--హలో ! నేను మీ కోసం ఏం చేయాలి?

Patient: Good Morning - గుడ్ మార్నింగ్. - Doctor. I don't feel good.- డాక్టర్ నాకు బాగోలేదు.

- Doctor: Come and sit here.- వచ్చి ఇక్కడ కూర్చోండి.

- Doctor: Open your mouth.- నీ నోరు తెరువు.

- Doctor: Since how long are you not feeling well?- ఎంత కాలం నుండి నీకు బావుంటాలేదు.

- Patient: Since yesterday.- నిన్నటి నుండి.

- Doctor: No problem. Did you have motions yesterday?- పర్వాలేదు. నిన్న ఏమైనా విరోచనాలు అయ్యాయా?.

-:Patient: No Doctor. Not so freely.- లేదు డాక్టర్,సుఖం విరోచనం అవ్వడం లేదు.

- Patient: Doctor I feel weak and do not feel like eating.- డాక్టర్ నేను నీరసంగా వున్నాను. తినబుద్ది కావడం లేదు.

- Doctor: Ok. And what else?- సరే, ఇంకేమైనా వుందా?

-:Patient: I feel like vomiting.- వాంతి వచ్చినట్టుగా ఉంటోంది.

- Doctor: Do you drink a lot of water?- నీవు ఎక్కువ వాటర్ తాగుతున్నావా?

- Patient: No Doctor, I don't have water too much.- లేదు డాక్టర్ , ఎక్కువ కూడా తాగడం లేదు.

- Doctor: Did you took any medicine?- నీవు ఏమైనా మందులు తీసుకున్నావా?

- Patient: Yes Doctor, I took a Crocin.- అవును సార్, క్రోసిన్ తీసుకున్నాను

-:Doctor: who asked you to take it?-అది తీసుకోమని నీకు ఎవరు చెప్పారు?

- Patient: No one Doctor. I took it myself.- ఎవరూ చెప్పలేదు, నేనే తీసుకున్నా.

- Doctor: why did you take it?- దీనిని ఎందుకు తీసుకున్నావు?

- Patient: Because I felt a headache.- ఎందుకంటే తలపోటుగా వుంది.

- Doctor: Nothing to be worried at. - బాధపడ నక్కర్లేదు.

- Doctor: Do you need quick relief?-: నీకు త్వరగా ఉపశమనం కావాలా?

- Patient: No Doctor. It is enough you give me medicines for now.- వద్దు డాక్టర్, ఇప్పుడు మీరిచ్చిన మందులు చాలు.

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
ఇ-టెండరు ప్రకటన నెం. CAOCWATETCECI VSKP2025004, తేది. 13.03.2025
**పని పేరు:** చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కనస్ట్రక్షన్/ఈస్ట్ కోస్ట్ రైల్వే/విశాఖపట్నం వారి నియంత్రణ పరిధిలో కొత్త లైను/డబ్లింగ్/మల్టీ ట్రాకింగ్ పనులు/వర్క్‌షాప్స్/షెడ్స్ వగైరా యొక్క వివిధ ప్రాజెక్టులు కొరకు సివిల్, ఎలక్ట్రికల్ మరియు సిగ్నల్ & టెలికాం పనులు కొరకు ప్రాజెక్టు మేనేజుమెంట్ సర్వీసెస్ (PMS) ఏర్పాటునకు ఆధారిటీ ఇంజనీరు నియామకం కొరకు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (RFP).
**సుమారు పని విలువ:** ₹ 69,66,39,563/-, బయానా: ₹ 36,33,200/-, పని పూర్తి చేయు కాలం: 42 (నలభై రెండు) నెలలు.
**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 14.05.2025న 1200 గంటలకు.
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: ఈ టెండరునకు ఏదైనా మార్పు/సవరణ జారీ చేయబడినదేమో తెలుసుకొనుటకు టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వెబ్‌సైట్‌ను మరొకసారి చూడవలసినదిగా విశ్వసనీయ టెండరుదారులకు సలహా ఇవ్వబడుతున్నది. టెండరుదారులు/బిడ్డర్లు క్లాస్-III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. మరియు IREPS పోర్టల్ నందు తప్పక నమోదు చేసుకుని ఉండాలి. రిజిస్టర్డ్ టెండరుదారు / బిడ్డరు మాత్రమే ఇ-టెండరింగ్ నందు పాల్గొనవలెను.
టెండరుదారులు యొక్క అన్ని సూచనలను టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు సమ్మతించినట్లు నిర్ధారించాలి.
డిప్యూటీ చీఫ్ ఇంజనీరు (Con)-I, విశాఖపట్నం
PR-186/CH/24-25

# మూల స్వయంవరం గ్రామాన్ని సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం కలపాక పంచాయతీ మూల స్వయంవరం గ్రామాన్ని వెంటనే సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు వృద్ధులు గ్రామంలో ఎన్టిపిసి కాలుష్యం వలన పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మూల స్వయంవరం గ్రామం అత్యంత కాలుష్య కారకమైన గ్రామంగా ఉందని వెంటనే తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. కిడ్నీ, చర్మ సంబంధిత, కంటి, ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్ వంటి వ్యాధులతో తీవ్రమైన కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని కూటమి ప్రపంచం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ గ్రామాన్ని తరలించాలని , లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. నివాసముంటని ఇండ్లు కూడా ఈ ఉప్పునీటి వలన పై కప్పులు పడిపోతున్నాయని ఇల్లులు నివాసయోగ్యం కాకుండా తయారవుతున్నాయని వ్యవసాయం పడడం లేదని మంచినీరు దొరకడం లేదని ప్రజలు తెలియజేస్తుంటే గుండె తరుక్కుపోతుందని ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రజల సమస్యలను పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఆదిలక్ష్మి, పార్వతమ్మ, పద్మ, అప్పల నరసమ్మ, గని శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్థాయి కమిటీలు ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్చార్జ్ ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ తప్పనిసరిగా స్వీకరించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు. ప్రతి బుధవారం మధ్యాహ్నం నుంచి పార్టీ క్యాడర్ తో నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించాలి. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కార్యకర్తల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణం, అన్ని విభాగాలలో కార్యక్రమాలు బాగా చేసిన వారిని అభినందించడం. మీటింగ్ అనంతరం మినిట్స్ కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించాలి. ప్రతి నెల ఇన్చార్జ్ మంత్రులు తమకు కెటాయించిన జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించాలి. మొదటి రోజు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించాలి. రెండవ రోజు పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కో ఆర్డినేటర్లతో కలిసి పార్టీ క్యాడర్ సమావేశం ఏర్పాటు చేయాలి. మీటింగ్ యొక్క మినిట్స్ కేంద్ర పార్టీ కార్యాలయంకు పంపించాలి. ఎవరైనా మీటింగ్స్ ను నిర్వహించని యెడల లిఖిత పూర్వక వివరణ ఇవ్వవలసి ఉంటుంది. కమిటీలు ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలి. గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు ఉన్న మెయిన్ కమిటీలు, అనుబంధ కమిటీలను ఏప్రిల్ 30వ తారీకు లోపల పూర్తి చేయాలని తాతయ్య బాబు తెలిపారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా : డా.కంచర్ల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని, వారికి ఏ విధమైన కష్టమొచ్చినా తనవంతు సహకారం అందిస్తానని కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీఅధ్యక్షులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, విశాఖ విద్యాదాత, ప్రముఖ సంఘసేవకులు డా.కంచర్ల అచ్యుతరావు భరోసా ఇచ్చారు. ఈ మేరకు కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో టిజెఎఫ్ బృందం డా.కంచర్లను ఘనంగా సత్కరించింది. ఉగాది సంబరాలకు రావాలని సాదరంగా ఆహ్వానించి.. ఆహ్వాన పత్రికను అందజేసింది. దానికి స్పందించిన ఆయన తాను టిజెఎఫ్ నిర్వహించే ఉగాది సంబురాలకు ఖచ్చితంగా వస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులిస్టుంతా తన కుటుంబమన్నారు. ఈ సందర్భంగా డా.కంచర్ల మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులు విధినిర్వహణలో నిబద్ధత పాటించాలని..వాస్తవాలకు పెద్దపీట వేయాలని, అవినీతిపై అలుపెరగని పోరాటం చేయాలని అదే సమయంలో ఆధారాలను పాఠకులకు తెలియజేయాలని సూచించారు. నిత్యం ఉద్యోగ బాధ్యతలపై ద్విచక్రవాహనాలపై ప్రయాణాలు చేసే జర్నలిస్టులందరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, ఎండవేడికి గురికాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఖచ్చితంగా జర్నలిస్టులందరూ యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పాలసీలు తీసుకోవాలన్నారు. మనపైనే ఆధారపడే కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని ప్రతీ జర్నలిస్టూ గుర్తించుకోవాలన్నారు. టిజెఎఫ్ నిర్వహించే ఉగాది సంబురాలకు తనవంతు సహకారం ప్రతీఏటా మాదిరిగానే అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిజెఎఫ్ అధ్యక్షులు ఈశ్వర్, ఉపాధ్యక్షులు జార్జిఫెర్నాండేస్, విశాఖ యూనిట్ ప్రతినిధి శ్రీనివాసరావు, నందకుమార్, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సుధీర్, నాగు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు తాగు నీటి చేతి బోర్లు ఏర్పాటు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని అయితంపూడి గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు, గ్రామ పెద్దలు కోరిక మేరకు గ్రామంలో నాలుగు త్రాగునీటి చేతు బోర్లు జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు ఏర్పాటు చేశారు. ఈ నాలుగు బోర్లలో ఒక బోరు పాడి రైతుల కోసం వ్యవసాయ కల్లాల దగ్గర ఏర్పాటు చేశారు. రెండు బోర్లు గ్రామంలో మరోక బోరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మరిడి తల్లి ఆలయం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ బోర్లు కు శనివారం జడ్పిటిసి శ్రీ దొండా రాంబాబు చేతుల మీదగా బోరు రిగ్గింగ్ ప్రారంభించారు. అనంతరం జడ్పిటిసి దొండా రాంబాబు మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటికి ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో త్రాగునీరు బోర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఒక అయితంపూడి గ్రామంలో కాకుండా బుచ్చయ్యపేట మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు త్రాగు నీటి బోరులు ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామంలో ఎవరికీ ఎటువంటి సమస్య వచ్చిన నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని అన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా పలు సమస్యలపై తన వంతు ఎంతో కొంత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దాడ నాయుడు, పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, కే.పీ అగ్రహారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాస్, పి.భీమవరం సర్పంచ్ పి.రామనాయుడు, పొట్టిదోరపాలెం ఉపసర్పంచ్ గుద్దేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సమగ్ర సర్వేపై మహిళలకు అవగాహన

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీ పరిధిలోని 81వ డివిజన్16,17,18 సచివాలయాలలో ఉన్న మహిళలకు సచివాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి సమగ్ర సర్వేలో సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సరిగా చెప్పడం లేదని ప్రభుత్వ పథకాలు పోతాయేమోనని అనుమానాలతో వివరాలు చెప్పడం లేదని ఈ సర్వే ద్వారా తెలుస్తుందని మహిళలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకి ఇచ్చిన హామీ ప్రకారం గత వైసిపి పాలనలో విధించిన ఆరు నిబంధనలను ప్రభుత్వం తొలగించిందని, మీ ఇంటిలో ఎంతమంది సభ్యులు ఉన్నారు, వారు ఏం చేస్తున్నారు, ఫ్యాన్లు ఫ్రిజ్లు ఏసీలు మిక్సర్లు ఏమున్నాయో వివరాలు చెప్పడం లేదని సచివాలయం అధికారులు మహిళలకు వివరించారు. సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు వారు అడిగిన వివరాలు సంపూర్ణంగా తెలియజేయండి. సంక్షేమ పథకాలు ఇప్పుడు వచ్చిన విధంగానే వస్తాయని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల గణేష్ సదరం శివ అప్పారావు మల్ల రామకృష్ణ ఎండపల్లి శేఖరు వామాల కుమార్ సతీష్ జనసేన నాయకులు బుద్ధ రాజేష్ కాంగ్రేగుల జోగేంద్ర బొడ్డేడ శేషు ఏపీ డి ఓ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ ప్రారంభం



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం వై.డి పేట పంచాయతీ నందు డ్వామా పి.డి పూర్ణిమ దేవి, మండల ప్రత్యేక అధికారిని వి. నాగ శిరీష ఫారం పాండ్ ప్రారంబించారు. వీరు మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, ఉపాధి హామీ పథకం ఎ.పి ఓ చిన్నారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే అవగాహన ర్యాలీ



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని వెదురుపల్లి గ్రామం లో రీ సర్వే అవగాహన ర్యాలీ ప్రారంభించారు. త్వరలో వెదురుపల్లిలో రి సర్వే జరుగుతుందని అందరూ రైతులు సహకరించాలని వెయ్యి ఎకరాల భూమి కలదని నాలుగు బృందాలుగా విడదీసి సర్వే చేస్తారని తహసిల్దార్ వేణుగోపాల్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిటి శివ, సర్వేరు ప్రసాద్ ,పారుపల్లి చిన్న బాబు, వీఆర్వో ,పంచాయతీ సెక్రెటరీ ,వీఆర్ఏ,లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## సీఎస్ఐఆర్-సీఆర్ఆర్ఐలో జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ పోస్టులు



న్యూదిల్లీలోని సీఎస్ఐఆర్-సెంట్రల్ రోడ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఆర్ఆర్ఐ).. కింది గ్రూప్ సి(నాన్ గేజిటెడ్)- జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 21 తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

**వివరాలు:** పోస్టులు

1. జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్: 177
2. జూనియర్ స్టెనోగ్రాఫర్: 32

**మొత్తం ఖాళీల సంఖ్య:** 209

**అర్హత:** సంబంధిత విభాగంలో టెన్+2/ ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత, టైపింగ్ స్కిల్స్, స్టెనోగ్రఫీ ప్రావీణ్యం ఉండాలి.

వయో పరిమితి: జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్‌కు 28 ఏళ్లుబీ జూనియర్ స్టెనోగ్రాఫర్‌కు 27 ఏళ్లు మించకూడదు. (ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లుబీ ఓబీసీ-ఎన్‌సీఎల్ వారికి మూడేళ్లుబీ దివ్యాంగ అభ్యర్థులకు పదేళ్ల సడలింపు ఉంటుంది).

జీతం: నెలకు జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్‌కు రూ.19,900-రూ.63,200బీ జూనియర్ స్టెనోగ్రాఫర్‌కు రూ.25,500- రూ.81,100.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, స్టెనోగ్రఫీ, టైపింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.500 (ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు/ దివ్యాంగులు/ ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు).

## సీఎస్ఐఆర్-సీఎస్ఎంసీఆర్ఐలో ఖాళీలు



గుజరాత్‌లోని సీఎస్ఐఆర్-సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మార్చి 31వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టు పేరు - ఖాళీలు**

1. సెక్యూరిటీ ఆఫీసర్: 01
2. జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్: 01
3. జూనియర్ స్టెనోగ్రాఫర్: 04
4. జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్(జనరల్): 05
5. జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్(ఫైనాన్స్ అండ్ అకౌంట్స్): 02
6. జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్(స్టోర్స్ అండ్ పర్చేస్): 02

**మొత్తం ఖాళీల సంఖ్య :** 15

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ, టెన్+2, ఉత్తీర్ణత, పారా మిలటరీ బలగాల్లో పని చేసిన అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** 31-03-2025 తేదీ నాటికి సెక్యూరిటీ ఆఫీసర్‌కు 35 ఏళ్లు, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్‌కు 30 ఏళ్లు, జూనియర్ స్టెనోగ్రాఫర్‌కు 27 ఏళ్లు, మిగతా పోస్టులకు 28 ఏళ్లు మించకూడదు.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.500, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజులో మినహాయింపు ఉంటుంది.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా.

**దరఖాస్తు చివరి తేదీ:** 31-03-2025.

## గతిశక్తి విద్యాలయంలో ప్రొఫెసర్ పోస్టులు



గుజరాత్‌లోని గతిశక్తి విద్యాలయం వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

**విభాగాలు:** సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఏవియేషన్ ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్

పోస్టు పేరు- ఖాళీలు

1. ప్రొఫెసర్: 05
2. అసోసియేట్ ప్రొఫెసర్: 09
3. అసిస్టెంట్ ప్రొఫెసర్: 07

**మొత్తం ఖాళీల సంఖ్య:** 21

**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: ప్రొఫెసర్‌కు 50 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు 45 ఏళ్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు 35 ఏళ్లు ఉండాలి.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ ద్వారా.

**ఎంపిక విధానం:** సెమినార్ అండ్ ఇంటరాక్షన్, ఇంటర్వ్యూ ఆధారంగా.

**దరఖాస్తు చివరి తేదీ:** ఏప్రిల్ 30

# అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలి

### లారీలను అనకాపల్లి పట్టణంలోకి రాకుండా టౌన్ బయటి నుంచి పంపించాలి : సిపిఎం డిమాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** అనకాపల్లి మండలంలో అక్రమ క్వారీలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు బి.ఉమామహేశ్వరరావు, అల్లు రాజు, కాళ్ళ తేలయ్యబాబులు డిమాండ్ చేశారు. శుక్రవారం అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ భారీ పేలుడు పదార్థాలతో బ్లాస్టింగులు చేసి అక్రమంగా క్వారీల్లో రాయిలను పెల్చడంతో చుట్టుపక్కల గ్రామాల్లో ఇల్లు బీట్ల వారుతున్నాయని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. పంటలు పైన, పశుగ్రాసంపైన దుమ్మి ధూళి పడడం వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వాహనాలు అనకాపల్లి పట్నం గుండా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని దీనివలన ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. అయినప్పటికీ మైనింగ్, రెవిన్యూ, రవాణా, పోలీసు అధికారులు మామూల్లుకి అలవాటు పడి నిర్లక్ష్యంగాను, బాధ్యతారహితంగాను వ్యవహరిస్తురన్నారు. దీనితో అక్రమార్కులను అడిగే వారే లేక యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతు ఆక్రమ ఆదాయాలు పెంచుకుంటున్నారని దీన్ని ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ అక్రమార్కులకు అండగా ఉంటూ అధికారులను తన పని చేయకుండా అడ్డుకుంటున్నారని దీనివల్లనే అధికారులు నిష్క్రియిక స్థితిలో ఉన్నారన్నారు. లారీల్లో సరైన నైపుణ్యం కలిగిన డ్రైవర్లు లేకపోవడంతో మొన్న అనకాపల్లి రైల్వే బ్రిడ్జిను, మునగపాకలో స్కూటర్ పై వెళ్తున్న వ్యక్తిని గుద్దివేయడంతో మరణించారు. అయినప్పటికీ లారీను ఆపకుండా నిర్లక్ష్యంగా వెళ్ళిపోయారన్నారు. క్వారీ యాజమాన్యాలకు రాజకీయ నాయకులు అండదండలు ఉండడమే కారణమన్నారు. ఇటువంటి వారికి ఎంపీ, ఎమ్మెల్యేలు సపోర్ట్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోని అక్రమ క్వారీలను మూసివేయాలని, పర్యావరణాన్ని, కాలుష్యాన్ని పరిరక్షించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేస్తుంది.

# వ్యవసాయ, విద్యా రుణాలు ఎక్కువగా అందించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** జిల్లాను మాంస, కూరగాయల క్లస్టరుగా ప్రకటించినందున బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన డి.సి.సి., డి.ఎల్.ఆర్.సి త్రైమాసిక సమావేశం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకులు లక్ష్యాలకు మించి రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాను మాంస, కూరగాయల క్లస్టరుగా ప్రకటించినందున బ్యాంకులు వ్యవసాయ, డైరీ, పౌల్ట్రీ ఉపాధిరంగాలకు లక్ష్యాలకు మించి రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ రంగంలో వచ్చే సంవత్సరానికి 17 శాతం వృద్ధి రావాలని అందుకు అనుగుణంగా యూనిట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యూనిట్లు ఏర్పాట్లకు యువతకు ఆయా రంగాలలో శిక్షణ అందించి ప్రోత్సహించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో పశువులు, గొర్రెలు, నాటుకోళ్ల పెంపకం, మైదాన ప్రాంతంలో కూరగాయలు పెంపకం సాగయ్యే విధంగా ప్రణాళిక, యూనిట్లు స్థాపించాలని తెలిపారు. మాంస ఉత్పత్తులు యూనిట్లు, కూరగాయలు ప్రాసెసింగు, ప్యాకింగు, నిల్వ కేంద్రాలకు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పంటకోత అనంతరం నష్టాలు తగ్గించాలని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించుటకు విద్యా రుణాలు అందించాలని, కళాశాలలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రుణ మేళాలు నిర్వహించి రుణాలు మంజూరు చేయాలని ఆన్నె తెలిపారు. నిరర్థక ఖాతాలలో గల డబ్బులను సంబంధికులను గుర్తించి అందజేయాలని తెలిపారు. సదరు ఖాతాదారులను గుర్తించుటకు డి.ఆర్.డి.ఎ., మెప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు. తోటలు, కూరగాయలు, పశు సంవర్ధక, డైరీ, మత్స్య పరిశ్రమలలో కాలానుగుణంగా ఉత్పత్తి సాధించే రంగాలకు ఆర్థిక చేయూత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో వ్యవసాయ, అనుబంధ రంగ రైతులను ప్రోత్సహించాలన్నారు. కౌలు రైతులకు కూడా వ్యవసాయ రుణాలు అందించాలని, ఇ క్రాప్ ఆధారంగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు అందించాలని తెలిపారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్తువులకు బ్రాండింగు, మార్కెటింగు సౌకర్యం కల్పించాలని తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలను, రుణ ప్రణాళిక అమలు నివేదికను పవర్ పాయంట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం 2025-26 పొటెన్షియల్ లింకిడ్ కార్యాచరణ ప్రణాళిక పుస్తకాన్ని విడుదల చేసారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ పి.నరేష్, ఆర్.బి.ఐ ఎం.జి.ఆర్.ఎల్.డి.ఒ. రాజేష్ కుమార్ కుంద్, నాబార్డ్ డీడీఎం సమంత్ కుమార్, డైరెక్టర్ ఎస్బిఐ బి.విజయకుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె.శచీదేవి, జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు, జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డా.బి.రామ మోహనరావు, ఉద్యానవన శాఖ అధికారి జి.ప్రభాకర్ రావు ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ విద్యార్థుల సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఇస్రో) సందర్శన




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ విద్యార్థులకు సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (ఎస్‌డిఎస్‌సి) ఎస్ హెచ్ ఏ ఆర్, ఇస్రో సందర్శించే అరుదైన అవకాశం లభించింది. ఈ సందర్శన ద్వారా వారు రాకెట్ లాంచ్ ప్యాడ్లు, కంట్రోల్ రూమ్ కార్యకలాపాలు, ఉపగ్రహ ప్రక్షేపణ విధానాలు వంటి కీలక అంశాలపై ప్రత్యక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.

ఈ సందర్శనలో ఇస్రో శాస్త్రవేత్త రామాంజనేయులు మార్గదర్శకత్వం వహించి, భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం, ఉపగ్రహ ప్రక్షేపణాల తీరుతెన్నులపై విలువైన సమాచారం అందించారు. విద్యార్థులు ఈ సందర్శన ద్వారా అంతరిక్ష సాంకేతికతపై లోతైన అవగాహన పెంపొందించుకుని, భవిష్యత్తులో స్పేస్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ అవకాశాలను అన్వేషించేలా ప్రేరేపితులయ్యారు. ఈ సందర్భంగా డైట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ, "డైట్ విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవడానికి, అత్యాధునిక సాంకేతికతలను అర్థం చేసుకునేందుకు ఇలాంటి పరిశ్రమా సందర్శనలు ఎంతో అవసరం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఈ తరహా అవకాశాలను అందించేందుకు మా సంస్థ కట్టుబడి ఉంటుంది," అని తెలిపారు.

ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠ రావు మాట్లాడుతూ, "భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అంతర్జాతీయ స్థాయిలో సాటిలేని ఘనతను అందుకుని, పరిశోధన మరియు ప్రయోగాల్లో నూతన ఒరవడిని నెలకొల్పింది. విద్యార్థులు ఇస్రో వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను సందర్శించడం వారిలో సాంకేతిక అవగాహన పెంపొందించడంలో ఎంతో సహాయపడుతుంది. ఈ పరిశ్రమా సందర్శన విద్యార్థులకు స్పేస్ టెక్నాలజీపై ప్రాక్టికల్ నాలెడ్జ్ ను అందించడంతో పాటు, వారి భవిష్యత్తు అవకాశాలను విశ్లేషించేందుకు దోహదం చేస్తుంది," అని తెలిపారు.

అలాగే, సి.ఎస్.ఈ విభాగ అధిపతి డా. కె. సుజాత మాట్లాడుతూ "ఇస్రో లో రాకెట్లు మరియు ఉపగ్రహాలు ఎలా పని చేస్తాయో ఈ సందర్శన ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి అవకాశం లభించింది. రాకెట్లు వివిధ దశలలో ఎలా విభజించబడతాయో, వాటి దిశ మరియు వేగ నియంత్రణ ఎలా జరుగుతుందో, ఉపగ్రహాలు నిర్దేశిత కక్ష్యలో ఎలా ప్రవేశిస్తాయో విశదంగా తెలియజేయడం జరిగింది. అంతరిక్ష ప్రయోగాల్లో వాడే ఆధునిక కంప్యూటింగ్ సిస్టమ్స్, డేటా అనలిటిక్స్, తక్కువ వ్యయంతో అధునాతన ప్రయోగాలను చేపట్టే విధానాల గురించి విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందారు," అని వివరించారు. ఈ విద్యా యాత్ర విజయవంతం కావడంలో సహకరించిన ప్రిన్సిపాల్, సి.ఎస్.ఇ విభాగం, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డైట్ విద్యార్థులకు ఆధునిక సాంకేతికతలపై అనుభవాధారిత బోధనను అందించడంలో ఈ సందర్శనం ఒక కీలకమైన మైలురాయి గా నిలిచింది.

# కరక రంగురాళ్ళ క్వారీపై ఎంపీ రమేష్ కన్ను!

### సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు డి వెంకన్న ఆరోపణ



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** కరక రంగురాళ్ళు క్వారి పై అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సియం రమేష్ కన్ను పడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. శనివారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు, అనంతరం మాట్లాడారు,దేశంలో అత్యంత విలువైన,రంగురాళ్ళు క్వారిల్లో ఒకటి అయిన కరక రంగురాళ్ళు క్వారిని దక్కించుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారని తెలిపారు కేంద్రంలో పట్టుండంతో దీనికి సంభందించిన అను మతులు చకచకా జరిగి పోతున్నాయని తెలిపారు దింతో పాటు,సరుగుడు ప్రాంతంలో లేటరైట్ తవ్వకాలకు మళ్లీరంగం సిద్ధమైయిందని,తెలిపారు.

ప్రభుత్వంలో అత్యంత కీలక వ్యక్తి తెర వెనుక ఉండి ఆడి స్తున్నారని తెలిపారు. జిల్లాలోని అత్యంత విలువైన ఖనిజ సంపదను పూర్తిగ దోసుకొనె పనిలో కూటమి నాయకులు పడ్డారని తెలిపారు, లేటరైట్ తవ్వి తర లించేందుకు వీలుగా భమిడిక లొద్ది క్వారీ నుంచి కాకినాడ జిల్లా రౌతుల పూడి వరకూ రహదారిని గత పక్షం రోజుల నుంచి మరమ్మతు చేస్తున్నారని తెలిపారు తవ్వకాలకు అవసరమైన మిషనరీని కొండపైకి చేర్చేసారని అన్నారు ఈవారంలో రహదారి మరమ్మతులు పూర్తి చేసిన తరువాత తవ్వకాలు ప్రారంభించాలని భావిస్తున్నారని తెలిపారు. 2013 కోయ్యూరు మండలం కాకరపాడుకు చేందిన జర్తాలక్ష్మణరావుకు 121 హేక్టార్లులో లాటరైట్ అనుమతి ఇవ్వగా అప్పట్లో జర్తాలక్షమణ రావు గిరిజనేతడుని షేడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు అనుమతి చెల్లదంటూ కోర్టు తీర్పును ఇచ్చిందని తెలిపారు,కాని ప్రభుత్వం వారికి అనుకూలంగా చట్టంలో మార్పులు చేసుకోని మరలా జర్తా.లక్షమణరావుకు అనుమతి ఇచ్చేసారని తెలిపారు, అయితే లక్ష్మణరావు కేవలం బినామీ మాత్రమేనని తెలిపారు అయితే రౌతుల పూడి వరకు రహదారి నిర్మించిన ప్రాంతం పై అనేక వివాదాలు ఉన్నాయని అన్నారు. రిజర్వు ఆటవీ ప్రాంతంలో వేలాది చెట్లు కొట్టేసి రోడ్డు నిర్మించారని తెలిపారు సరుగుడు ప్రాంతంలో గల మేలు రకం లేటరైట్ ఉండడంతో కూటమికి చెందిన కొందరు నేతల కన్ను పడిందని తెలిపారు గిరిజనులకు మైనింగ్ రంగు రాళ్ళు లీజులు వచ్చేలా తెర వెనుక సీఎం రమేష్ ను ఉంచి అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు పోందు తున్నారని తెలిపారు విషయాన్ని ఇప్పటి వరకూ అత్యంత గోప్యంగా ఉంచారని వాటిని గనుల శాఖ పరిశీలించి జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వానికి పంపగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూటమి నాయకులు చేతులో ఉండడంతో.ఆటవీ, పర్యావర ణ మంత్రిత్వ శాఖల కమిటీలు పరిశీలించి ఆమోదం తెలిపాయని అన్నారు,భవిష్యత్తు అనకాపల్లి జిల్లా లోని మైనింగ్ రంగురాళ్ళు ఖనిజ సంపద మొత్తం సియం రమేష్ నాయకత్వ లో కూటమి నాయకులు చేతుల్లోకి వెళ్ళి పోతుందని తెలిపారు,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి అపాక పోతే భవిష్యత్తు లో అనకాపల్లి జిల్లా ఎడారిగా మారబోతుందని వెంకన్న స్పష్టం చేశారు.

# ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ మండలం గోర్లివాని పాలెం కాలనీలో చరిత్ర కందిన తొట్ట తొలి తెలుగు చక్రవర్తి నవశక సృష్టికర్త ప్రధమంద్ర మహా పాలకుడు శాలివాహన చక్రవర్తి వేడుకలు శనివారం కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శాలివాహనుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం శాలివాహన సంఘం అధ్యక్షులు అనకాపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ శాలివాహనుడు కుమ్మర కులంలో పుట్టిన ఆణిముత్యం అని అఖండ భారతదేశాన్ని కశ్మీరం నుండి కన్యాకుమారివరకు, అరేబియా సముద్రం,బంగాళాఖాతం,హిందూమహా సముద్రం ఈ మూడు సమముద్రాలలో తన అశ్వానికి నీరు తాగించి ఈ మూడు సముద్రాల మధ్యన ఉన్న అన్ని దేశాలను జయించి అఖండ భరతావనిని ఏలిన తొలి తెలుగు చక్రవర్తి, తన రాజ్యంలోని ప్రజలకు సుసంపన్నమైన పరిపాలన అందించిన గొప్ప పరిపాలనా దక్షుడని, అంతకు ముందు విక్రమాదిత్య శకంగా బాసిలుతున్న తరుణంలో,విక్రమాదిత్యున్ని ఓడించి, అఖండ భరతావనికి పట్టాభి శక్తు డైనాడని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా శాలివాహన సంఘం సభ్యులు అనకాపల్లి అప్పారావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం శాలివాహనుడి పట్టాభి శేకాన్ని అనుసరించి, భారతదేశ ప్రభుత్వ క్యాలెండర్ ని రూపోందిచింది అంటే శాలివాహనుడు ఎంతటి గొప్ప చారిత్రాత్మక పురుషుడు గా గుర్తించిందో అన్న విషయం మనం తెలుసుకోని ఈ సమాజానికి తెలియ జేయాలి,ఆ మహాపురుషుడు కుమ్మర ముద్దుబిడ్డ అని ఈ ప్రపంచానికి తెలియ జేయాలని, కుమ్మర సమాజానికే కాదు, భారతదేశ సంస్కృతి సంప్రదాయాలలో ప్రతి మానవుని జీవన విధానంలో, శాలివాహన చక్రవర్తి మమేకమై ఉన్నాడు అని తెలియ చేయాలి,అలా తెలియ చేయాలి అంటె, కుమ్మర మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించాలి,భావితరాలకు మన శాలివాహనుని వీర గాథలను, వారి గొప్ప చరిత్రను తెలియపజేసే విధంగా స్ఫూర్తిని అందించాలని పెర్కోన్నరు. శాలివాహన చక్రవర్తి శత్రువుల గుండెల్లో సింహస్వప్నంగా మెదలిన గొప్ప పోరాట యోధుడని శాలి వాహన చక్రవర్తి భారతదేశం లో రాజుగా తన సామ్రాజ్యాన్ని విస్తరించే పనిలో తెలంగాణ లో కోటి లింగాల ప్రదేశం. ఆంధ్ర లో అమరావతి కేంద్రంగా పాలించిన గౌతమీ పుత్ర శాతకర్ణి పట్టాభిషిక్తుడైన నాటి నుంచీ శాలివాహన శకం ప్రారంభం అయిందని. అలా ఇప్పటికి 1946 ఏళ్లు గడిచి 1947 లోకి (2025ఈ ఉగాది నుండి)అడుగు పెట్ట బోతున్నామని, ఇది భారత ప్రభుత్వం అధికారిక క్యాలెండర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రామారావు, ఎ నాగమహేస్ , ఏ దేముడు, ఎ హరి ప్రసాద్, ఎ.అబ్బాయి , ఎ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# 25 న జీడీ రైతుల సమస్యలపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జీడీ రైతులు సమస్యలు పై ఈనెల 21న దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం చేపాదు తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి దోర పేర్కొన్నారు, శుక్రవారం సాయంత్రం వాలాబులో జీడీ రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి నిర్సన తెలిపారు అనంతరం వారు మాట్లాడారు,,జీడి పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి,చెరకు,పత్తి మొదలగు పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుందని.కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు మార్కెట్ సౌకర్యం కల్పించక పోవడం ధర కూడా నిలకడగా ఉండక పోవడం జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు వ్యాపారుల చేతికి జీడిపిక్కలు చేరిన తరువాత అమాంతంగా జీడి ధర పెరుగుపోతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్టపోతున్నారని అవేదన వ్యక్తం చేసారు.జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగా నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని తెలిపారు.జీడి రైతులను మోసగి స్తున్నారని తెలిపారు ప్రస్తుతం 80 కేజీల జీడి పిక్కల బస్తాకు వ్యాపారులు రూ. 8,000/-మాత్రమే చెల్లిస్తున్నారని దీంతో జీడి రైతులు వ్యాపారుల చేతిలో దోపిడీకి గురి అవుతున్నారని అన్నారు. జీడిపప్పు బస్తా 80 కేజీలు పిక్కలకు 22 కేజీలు పప్పు వస్తుందని తెలిపారు మరో 3 కేజీలు ముక్కలు,తొక్కలు ఒక బస్తాకు 50 కేజీలు వస్తాయని. దీని ప్రకారం ప్రస్తుత మార్కెట్లో ధరల ప్రకారం సుమారు బస్తాకు రూ.19,400/- లు ఆదాయం వ్యాపారులకు వస్తుందన్నారు. ప్రోసెసింగ్ ఖర్చు బస్తాకు రూ.2,000/-లు, రైతుకు చెల్లించే రూ.16,000/- లు కలిపి మొత్తం రూ.18,000/-లు ఖర్చులకు పోగా ఒక బస్తాకు రూ.1900/- లు వ్యాపారులకు మిగులు తుందని తెలిపారు మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకొని జీడి రైతులకు న్యాయమైన ధర చెల్లించి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు కేజీ జీడీ పిక్కలకు రెండు వందలు రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని రైతు భరోసా కేంద్రాలు ద్వారా ప్రభుత్వ మే కోనుగోలు చేయాలని డిమాండ్ చేసారు,ఈనెల 25 న దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో మాసాడ సన్యాసిరావు మాదల అచ్చిబాబు రాంబాబు మాదల క్రిష్ణ మాదల ధర్మరాజు ఎరుకు నాయుడు మాసాడ భీమరాజు తో పాటు అదికసంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధి అవకాశాలు పొందాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** నైపుణ్యాభివృద్ధి సంస్థ అందిస్తున్న శిక్షణను వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు తెలిపారు. సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా పరవాడ రాంకీ కర్మాగారంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు, ఉద్యోగం పొందిన అభ్యర్థులతో మానవ వనరుల అభివృద్ధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రయోజనాల గురించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిశ్రమ ప్రాంగణాలలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కంపెనీలలో ప్రత్యక్షంగా ఉద్యోగాల కల్పనకై శిక్షణా కార్యక్రమాలను అందిస్తోందని, ఈ కార్యక్రమం తొంబైనాలుగు శాతం ప్లేస్మెంట్ రేటును సాధించిందని, ఇది ఉపాధిని పెంచడంలో మరియు స్థానిక పరిశ్రమలకు మద్దతు ఇవ్వడంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రభావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా విలువైన నైపుణ్యాలను అందించడమే కాకుండా, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించడం ద్వారా ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి దోహదం చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా కార్యక్రమాల ద్వారా స్థానిక సంఘాలను శక్తివంతం చేయడానికి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఉదాహరణకు స్థానిక గిరిజన సంఘాలకు వివిధ ఆకారాలు మరియు డిజైన్లలో బుట్టలు నేయడంలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి మరియు వారి గృహ ఆదాయాన్ని పెంచుకోవడానికి వీలు కలిగిందని తెలిపారు. నోడల్ ఏజెన్సీలు కళాకారుల నైపుణ్యాలను పెంపొందించుకోవడం సులభతరం చేశాయన్నారు. కొత్త డిజైన్లను సృష్టించడానికి, రంగు ఆకులను ఉపయోగించడానికి మరియు ఉత్పాదకతను పెంచడానికి తగిన సాధనాలను ఉపయోగించడానికి వీలు కల్పించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, ఫార్మా అసోసియేషన్ ప్రెసిడెంటు సుబ్బారావు, విశాఖ ఫార్మా సిటీ డిజిఎం బి. గిరిధరరావు, జిఎం డిఐసి జి. నాగరాజారావు, లేబరు డిపార్టుమెంటు కమీషనరు కె. వసంతరావు, ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు, ఉద్యోగం పొందిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# గ్రామీణంలో ఓటిపి ఆందోళన

**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** గ్రామీణ ప్రాంతాలలో ఓటీపీ ఆందోళన నెలకొల్పుతుంది. మాడుగుల కేంద్రంలో సచివాలయం ఒకటి నుండి ఫోన్ చేస్తున్నాం అంటూ వివిధ రకాలైన సర్వేలను నిర్వహిస్తూ ఓటిపి చెప్పమని కోరడంతో ఓటిపి చెప్పడానికి ఆందోళన పడుతున్నట్లు ప్రజలు ఆపోతున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ సర్వేలు ప్రచారంలో లేకపోవడం సచివాలయ సిబ్బంది ప్రజల వద్దకు రాకపోవడం ఈ ఓటిపి ఆందోళనకు కారణాలు. ఇదిలా ఉంటే సచివాలయంలోనే కూర్చొని సచివాలయ పరిధిలో గల అభ్యర్థులకు ఫోన్ కాల్స్ చేయడం ద్వారా ఫోన్లోనే ఓటిపి కోరడం ద్వారా వివిధ అనుమానాలకు తావిస్తుంది. ఏ ఒక్కరూ ఫోన్లో ఓటీపీలు చెప్పకూడదు అని బ్యాంకు సిబ్బంది ఎన్నో హెచ్చరికలు జారీ చేస్తున్న వేళ ఇలా ఫోన్లో అడగడం ద్వారా వారి ఖాతాలలో నిల్వ ఉన్న సొమ్ములు కోల్పోతామేమో అని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే సచివాలయ సిబ్బంది నేరుగా విద్యార్థి వద్దకు రాగలిగితే ముఖాముఖిగా చేసే సర్వేలు నిజమైనదిగా ప్రజలు గుర్తిస్తున్నరని వారిని నమ్మడానికి ఆస్కారం ఉంటుందని పలువురు తెలియజేస్తున్నారు. ఫోన్ చేసి అభ్యర్థి పేరు చెప్పి ఓటిపి చెప్పమని కోరడం ప్రమాదమని పలువురు భావిస్తున్నారు. కావున సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా అభ్యర్థితో ముఖాముఖిగా మాట్లాడి సర్వేలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే ముప్పిడి




తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలం ఎంపీడీవో ఆఫీస్ నందు జరిగిన మండల స్థాయి ప్రభుత్వ అధికారులు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులను మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అడిగి మరీ తెలుసుకుని అధికారులను తక్షణమే పనులు చేపట్టాలని హుకుం జారీ చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు వేసవికాలం దొరబడింది గనుక మంచినీటి సమస్య ఎక్కడా కూడా కొరత లేకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. పైప్లైన్ లో చిన్న చిన్న మైనర్ రిపేర్ లో ఉన్న వెంటనే చేయించాలని, అలాగే మండలానికి ఐదు బోర్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు మాత్రమే అయినదని త్వరితగతిన పనులు చేపట్టడానికి కొంత సమయం పట్టవచ్చన్నారు.

గడచిన ప్రభుత్వం బటను నొక్కే కార్యక్రమం తప్ప ప్రజల సంక్షేమం గురించి ఎక్కడ పట్టించుకున్న దాఖలాలు లేవని, వైసిపీ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈరోజుకి కూడా వడ్డీ కూడా కట్టలేని పరిస్థితుల్లో మనం ఉన్నామని గుర్తుచేశారు.

గత ప్రభుత్వంలో రైతులు పండించిన పంటను రోడ్డు మీదకు తెచ్చే పరిస్తితి లేదు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు కోట్ల 66 లక్షలు తోటి గ్రాండ్ తీసుకొచ్చి రైతులకు పంత రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం నిర్మించిన కాలనీలలో రోడ్ల నిర్మాణం, మంచినీటి సదుపాయం, డ్రైన్ నిర్మాణం కూడా లేదు అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు

వాటన్నిటినీ కూడా అంచెలంచెలుగా పరిష్కారిద్దాం, కొత్తగా కొట్టుకునే కాలనీ నిర్మాణంలో ప్రభుత్వం 1,80,000 కేటాయిస్తే దానికి అదనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఎస్సీ, బీసీలకు 50,000, ఎస్టీలకు 75000 పెంచుతూ ఎన్.డి.ఏ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వ్యవసాయ రంగంలో రైతులను ముందుకు తీసుకెళ్లే దిశగా ఎండీఏ ప్రభుత్వం పనిచేస్తుందని పార్టీలకు అతీతంగా అందరం కూడా గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని ప్రస్తుతం ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని దీన్ని మరింత ముందు తీసుకువెళ్లే దిశగా సోలార్ సిస్టం ని ప్రభుత్వమే ఉచితంగా అమర్చి 240 యూనిట్లు వరకు ఉచితంగా వాడుకోవచ్చని అందులోనే 100 యూనిట్లు వాడుకొని మిగిలిన కరెంటును ప్రభుత్వానికి వెనక్కి ఇస్తే ప్రభుత్వమే 2.9పైసలు వినియోగదారులకు చెల్లిస్తుందని, ప్రభుత్వం మహిళలకు 100 ఉచిత కుట్టు మిషన్లు ఇచ్చే దిశగా మూడు నెలలు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తుందని, అదేవిధంగా నాటు సారాయి, గంజాయి, డ్రగ్స్ రహిత దిశగా ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఈ డ్రైవ్ లో సమాజానికి హాని కల్పించే ఎలాంటి వారినైనా, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియపరచడం జరిగిందని గుర్తు చేశారు.

# భూగర్భ జలాలు పెంపొందించి నీటిని పుష్కలంగా కాపాడుకోవచ్చు



కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- వర్షపు నీరుని ఒడిసి పట్టుకుంటే నీరు పుష్కలంగా లభిస్తుందని తద్వారా పంటలకు పూర్తిగా ఉపయోగపడుతుందని ఏపీవో అప్పలరాజు సర్పంచ్ పి ట సింహాచలం వైస్ ఎంపీపీ అంబటి నూకలమ్మ లు అన్నారు. శనివారం మండల కేంద్రం రాజేంద్రపాలెం వ్యవసాయ భూములను ఫారం పాండు కూ శంకుస్థాపన చేశారు.

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఎంఎన్ఆర్జిఎస్ ద్వారా రైతులకు ఫారం ఫండ్స్ నిర్మించడం వల్ల, వర్షపు నీరు అందులో చేరటం కారణంగా అనేక రకమైన పంటలు పండించుకోవడానికి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఏపీఓ అన్నారు. మిగిలిన నీరు భూమిలో ఇంకిపోవడం ద్వారా భూగర్భ జలాలు మరియు పర్యావరణ సమతుల్యం కాపాడి, వాతావరణంలో జరుగు అసమానతలను, భూతాపం తగ్గించి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఏపీవో అప్పల రాజు.. మాట్లాడుతూ కొయ్యూరు మండలం 33 పంచాయతీలో మంజూరైనటువంటి 825 ఫారం ఫాండ్లకు గాను 231 పూర్తిగా నిర్మించడం జరిగిందన్నారు. రాజేంద్రపాలెం సర్పంచ్ పీ ట సింహాచలం మాట్లాడుతూ.. నీటిని అందరూ దుర్వినియోగం చేయకుండా భావితరాలకు అందించడానికి అందరూ చక్కగా ఉపయోగించుకోవాలని చెప్పారు.

కొయ్యూరు మండల వైస్ ఎంపీపీ అంబటి నూకలమ్మ... మాట్లాడుతూ నీరు అందరికీ నిత్యం అవసరమని అది లేకుంటే జీవరాశి మనుగుడా కష్టమని చెప్పారు. జనసేన కొయ్యూరు మండల అధ్యక్షులు లక్ష్మణ్..మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, ఫారం ఫాండ్ నిర్మించడం ద్వారా రైతులకు అనేకమైన ప్రయోజనాలు చేకూరడంతో పాటు, నీరె జీవనాధారం కాబట్టి నీరు ఉంటే ఏదైనా సజీవం లేకుంటే సమస్త ప్రపంచం నిర్జీవం అయిపోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి గూడెం శేషుబాబు రాజేంద్రపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ బల్ల ప్రసాద్ , మాజీ ఫిసా కార్యదర్శి కాకర సోమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను నాశనం చేసిన వైసీపీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- శాసన మండలిలో ఇటీవల జరిగిన సమావేశాల్లో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ పచ్చి అబద్ధాలు మాట్లాడరని, ఆయన విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో విద్యాశాఖలో చిత్ర విచిత్రాలు జరిగాయని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. 2019-24 మధ్యలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయాయని వెంకటరావు అన్నారు. పాఠశాలలకు రంగులు కొట్టి 1800 కోట్లు నాకేసారని, సీబీఎస్ఈ, వరల్డ్ బ్యాంక్ స్టాల్ ఒప్పందం నేపథ్యంలోనే 4,700 పాఠశాలలు మూసివేయడం, బైజుస్ కుంభకోణం ఈ విధంగా తమ ఐదేళ్ల పాలనలో అక్షర రంగానికి అవినీతి ముసుగు తొడిగేసారని వెంకటరావు మండిపడ్డారు. విద్యాశాఖ నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులపై నానా యాగి చేసి అవమానపరిచారని, ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖలో విద్యార్థులు సంఖ్య తక్కువ అవ్వడం వల్ల విద్యా కానుక ఖర్చు పెరిగిపోయిందని వెంకటరావు అన్నారు. విద్యా కానుక 2021-22 లో 45 లక్షల మంది విద్యార్థులకు 789 కోట్లు ఖర్చు చూపించిన ప్రభుత్వం 2023-24 లో 39 లక్షల మంది విద్యార్థులకు 1042 కోట్లు ఖర్చు పెరిగింది అంటూ 270 కోట్లు అడ్డంగా దోచేశారని, టోఫెల్ కి అందర్నీ సన్నిహితం చేస్తున్నామని నాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అనేకసార్లు ప్రకటనలు చేశారని, లిక్విడ్ ఇంగ్లీష్ ఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఢిల్లీలో ఉందని, ఈ సంస్థకు 34 మంది ఉద్యోగులే ఉన్నారని, వాళ్లు ఆంధ్రప్రదేశ్ కు వచ్చి ఎస్ఈఆర్టీ బాగుందని బొత్స సత్యనారాయణ ప్రకటన చేశారని, ఎంపిక చేసిన టీచర్లకు టోఫెల్ ట్రైనింగ్ ఇచ్చామని, విద్యార్థులందరూ టోఫెల్ కి సిద్ధంగా ఉన్నారని నాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విద్యాశాఖ మంత్రి బొత్స తెగ ప్రగల్భాలు పలికారని వెంకటరావు అన్నారు. వాస్తవానికి లిక్విడ్ ఇంగ్లీష్ ఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వెబ్ సైట్ ని చూస్తే అసలు బండారం బయటపడుతుందని, ఈ విధంగా నూతన విద్యా విధానం పేరుతో నానా ప్రగల్భాలు పలికి, పేద విద్యార్థులపై అసమర్ధ అవినీతి విధానాలను అమలు చేసిన ఘనత వైసీపీకి దక్కుతుందని, నేడు కూటమి ప్రభుత్వంపై ఫీజు పోరు, యువత పోరు ఉద్యమాలకి వాయిదాల మీద వాయిదాలు వేసుకొని కూటమి ప్రభుత్వంపై యుద్ధం చేయడం ప్రజలు గమనిస్తున్నారని జగన్ నిర్ణయాలు హాస్యస్పదంగా, విడ్డూరంగా ఉన్నాయని, ప్రజలు బుద్ధి చెప్పిన, వీరిలో మార్పు రాలేదని ప్రజలు చర్చించుకుంటున్నారని వెంకటరావు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ టిడిపి నాయకులు పిల్లా తారకేష్ పాల్గొన్నారు.

# జీడిమామిడి కిలో రూ. 200 గిట్టుబాటు ధర కల్పించాలి



కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):- కొయ్యూరు మండలంలోని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ సూరిబాబు అధ్యక్షతన సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు కొయ్యూరు మండలంలో చింతలపూడి గ్రామంలో జీడి మామిడి రైతులతో గ్రామస్తులతో యాత్ర నిర్వహించారు యాత్ర సందర్భంగా జీడిమామిడి తోటలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్ ధర్మాన పడల్, స్థానిక సర్పంచ్ సర్పంచ్ సెగ్గి సన్యాసి రావు తో కలిసి జీడి చెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస వద్ద జీడీ మామిడి, కొండ పోడు పట్టాలపై సమస్యలపై రైతులు, స్థానిక సమస్యలపై ప్రస్తావించారు.

జీడిమామిడి రైతులు చింతలపూడి, గింజర్తి , లుబుర్తి మాకవరం గ్రామ రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనరస మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధుల్లో సుమారు 5వేల ఎకరాల లో జీడి మామిడి సాగుచేస్తున్నారని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. జీడి మామీడికి మద్దతు ధర కేజీకి రూ.200 చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ జోక్యం చేసుకుని ఐ టి. డి.ఏ ద్వారా కొనుగోలు చేయాలని, తునికల్లో మోసం అరికట్టాలని కోరారు. ఉపాధి హామీ పథకం వర్తింపు చేసి తోటలు అభివృదికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కొయ్యూరు కేంద్రగా జీడి మామిడి పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలని, జీడిమామిడి తోటలకు ఇన్సురెన్స్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే గిరిజనులు సాగు చేసుకుంటున్న కొండపోడుకు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని, పట్టాలు లేక అనేకమంది గిరిజన రైతులు పంట రుణాలు రైతు భరోసాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు మాత్రం వేలాది ఎకరాల భూమిని అప్పనంగా,ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరిట అప్పగిస్తున్నారని ఆరోపించారు. మారుమూల గ్రామాల్లోని మౌలిక సదుపాయాలు లేవని, ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా త్రాగు నీరు, డ్రైనేజ్, సి సి రోడ్ మొదలగు సమస్యలతో తీవ్రంగా ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న పరిష్కారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కొయ్యూరు మండలం లో పార్టీ బృందం చైతన్య యాత్ర నిర్వహిస్తుందని తెలిపారు.

**జీడిమామిడి రైతు కమిటీ ఏర్పాటు**

ప్రెసిడెంట్ గా కుర్రు లింగరాజు. మిగిలిన వైస్ ప్రెసిడెంట్ సభ్యులుగా కి మూడు రాంబాబు పాంగి గంగరాజు కార్య దర్శులుగా పోలోజు రమణమ్మ కూడా లక్ష్మిలు సభ్యులుగా ఏర్పాటు చేయగా ఈ కమిటీని ఈ గ్రామ రైతులు ఆమోదం తెలిపారు.

కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్ సూరిబాబు తో పాటు గిరిజన సంఘం నాయకులు ఇక్కడి రైతులు గిరిజన సంఘ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీను పరామర్శించిన వైకాపా నాయకులు



దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):- శనివారం మండలం లోని,ముసిడిపల్లి గ్రామం లో దేవరాపల్లి మండల జడ్పీటీసీ కర్రి సత్యం,దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు,ఎంపీటీసీలు,సర్పంచ్లును వారి వెంట పెట్టుకొని విచ్చేసి ముసిడిపల్లి ఎంపీటీసీ శ్రీమతి బొడ్డు లక్ష్మి ఇటీవల వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తు కాలు జారీ పడిపోవడంతో శస్త్ర చికిత్స జరిగి అనారోగ్యంతో వైద్యం పొందుతుండగా శనివారం ముసిడిపల్లిలో వారి స్వగృహం లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు,యోగ క్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని అని దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏం.అలమండ ఎంపీటీసీ పోతల వెంకటరావు,మామిడిపల్లి ఎంపీటీసీ పంచాడ సింహాచలం నాయుడు,చింతలపూడి ఎంపీటీసీ శ్రీమతి బండి గౌరమ్మ, ఏ.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చింతల వెంకటరమణ,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంటాకు శ్రీను, రుత్తల రాంబాబు, చల్లా మహేష్, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు అప్పారావు, బొడ్డు అప్పారావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిర్రా రాజేంద్రప్రసాద్



తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్):- తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన చిర్రా రాజేంద్రప్రసాద్ ను చర్మకార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భాన చిర్రా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే చర్మకారుల పెన్షన్లను అర్హత కలిగిన వారికి అందేలా తన వంతు కృషి చేస్తానని సూచించారు. తన తండ్రి చిర్రా నాగేశ్వరరావు ఎస్సీ వర్గీకరణ కోసం మొట్టమొదటి ప్రాణ త్యాగం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని రాష్ట్రంలో చర్మకారుల కోసం వారి సంక్షేమం కోసం పాటుపడే విధానాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ నాకు ఈ పదవి కట్టబెట్టారని హర్షం వ్యక్తం చేశారు.

# వేద వేదాంతి గురుకుల మహావిద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- శ్రీ శృంగేరి శారదా పీఠం ఆధ్వర్యంలోని పల్నాడు జిల్లాలోని మాదిపాడు గ్రామంలో గల వేద వేదాంత గురుకుల మహా విద్యాలయంలో వేద విద్యనభ్యసించదలచిన తెలుగు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారని ధర్మాధికారి ప్రొఫెసర్ డీవీఆర్ శేషాద్రి ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని తెలుగు విద్యార్థులకు ఇది ఓ సువర్ణావకాశమని, శనివారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు.

వేద విద్యను అభ్యసించదలచిన వారు 9963057025 అనే నంబరు ద్వారా వాట్సాప్ సందేశం పంపడం ద్వారా లోతైన సమాచారం పొందగలరని ఆయన సూచించారు. ఈ వాట్సాప్ చాట్ బాట్ (సంభాషణ) లో విద్యార్థులకు అవసరమైన అతి ముఖ్యమైన సమాచారం ప్రాథమికంగా లభిస్తుందని తెలిపారు. దరఖాస్తులను నేరుగా ఈ వాట్సాప్ ద్వారా విద్యార్థులు నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని వివరించారు.

పరిశోధన ఈ క్యాంపస్లో కీలక భాగంగా కొనసాగి, సమర్ధవంతమైన భాగస్వామ్యాలతో మరింత అభివృద్ధి చెందుతుందని ధర్మాధికారి శేషాద్రి వివరించారు. వివిధ శాఖల బోధన అందుబాటులో ఉంటుందని అన్నారు. కృష్ణ యజుర్వేదం తైత్తిరీయ శాఖ, శుక్ల యజుర్వేదం - కాణ్వ కాఖ, ఋగ్వేదం - పాఠల శాఖ వంటి వేదాలకు సంబంధించిన పూర్తి స్థాయి విద్య అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే, కృష్ణ యజుర్వేద స్మార్థం అభ్యసించాలనుకునే విద్యార్థులకు ప్రత్యేకంగా బోధన అందించబడుతుంది అన్నారు.

ఏడాదికి కనీసం ఇద్దరు ఘనపాఠులు, ముగ్గురు క్రమపాఠులు ఉత్తీర్ణులుగా తయారవుతారని తెలిపారు. ఒక వేద విద్య పూర్తి చేయడానికి పన్నెండు సంవత్సరాల సమయం పడుతుందని అన్నారు.

ఈ పరీక్షలు శ్రీ శ్రీ శృంగేరి శారదా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని చెప్పారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు శ్రీ శ్రీ శృంగేరి జగద్గురువుల ధర్మపత్రము అందుకోవడంతో పాటు ప్రత్యేక ఆర్థిక పురస్కారాన్ని కూడా పొందుతారని తెలిపారు. వేద విద్యను సదాచారంతో బోధించే అంకితభావం గల, అధిక పాండిత్యం కలిగిన ఉపాధ్యాయులు ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు. వారికి ఆర్థికంగా సముచిత పారితోషికం, వేద ఆధారాలకు అనుగుణంగా జీవించే ఉత్తమ వాతావరణం అందించబడుతుందని అన్నారు.వేద విద్యా వికాసానికి విస్తృత ప్రణాళిక 1993లో శ్రీ శ్రీ శృంగేరి శారదా పీఠం ఆశీస్సులతో స్థాపించబడిన ఈ గురుకుల మహావిద్యాలయం, వేద జ్ఞానం, సనాతన ధర్మ పరిరక్షణ, అభ్యసన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

అలాగే గ్రామీణ, గిరిజన విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు పాఠశాల ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. విద్యార్థులకు ధార్మిక విలువలతో కూడిన ఆధునిక విద్యను అందించడంతో పాటు, ప్రపంచ స్థాయిలో అవకాశాలను అందించేందుకు అవసరమైన మెళకువలు నేర్పనున్నారని వెల్లడించారు.

ఇదే సందర్భంలో, మహావిద్యాలయ ప్రాంగణంలో ఔషధ వృక్షాలను నాటనున్నట్లు ప్రకటించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల్లేకుండా పూర్తిగా సింద్రీయ వ్యవసాయ విధానాన్ని అనుసరించనున్నారని తెలిపారు.

అదే విధంగా ఇక్కడ విద్యార్థులకు వసతి, ఆహారం, విద్యా సదుపాయాలు పూర్తిగా ఉచితంగా అందించనున్నారని పేర్కొన్నారు. శ్రీ శ్రీ శృంగేరి శారదా పీఠం నిర్వహించే నిశ్చిత పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసినవారు, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్ పొందనున్నారు. అదనంగా, ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ప్రామాణిక డిగ్రీలను అభ్యసించేందుకు అవకాశం కల్పించనున్నారని చెప్పారు.

వేద విద్యార్థులకు తగిన ఆర్థిక మద్దతు, ఉపకార వేతనాలు అందించబడతాయన్నారు.వేద విద్యాభ్యాసం చేసిన వేద అధ్యాపకులకు తగిన పారితోషికం, ఆధునిక వసతులు, కుటుంబ అనుకూల వాతావరణాన్ని కల్పించనున్నారనివెల్లడించారు. తద్వారా, వారికీ భద్రతా పరంగా మెరుగైన అవకాశాలు కల్పించడంతో పాటు, భవిష్యత్ తరాలకు వేద విద్య బోధించే అవకాశం అందించనున్నారని అన్నారు. 2035 నాటికి వేద వేదాంత గురుకుల మహావిద్యాలయాన్ని ప్రపంచస్థాయి విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని శృంగేరి జగద్గురువులు సంకల్పించినట్లు ప్రొఫెసర్ శేషాద్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కింద 51 ఎకరాల విస్తీర్ణంలో గురుకులం అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. ఇందులో 20 మంది గురువులు, 200 మంది విద్యార్థులు ఉంటారని చెప్పారు.

నిజాయితీ, జవాబుదారీతనం, కరుణ, పర్యావరణ పరిరక్షణ వంటి విలువలను పాటిస్తూ, వేద విద్యను ప్రచారం చేయడమే మా లక్ష్యం. ఆధునిక సమాజంలో వేద విజ్ఞానాన్ని అందరికీ చేరువ చేసేందుకు శ్రీ శ్రీ శృంగేరి పీఠం నిబద్ధంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో పూర్వ కొరమండల్ ఫెర్టిలైజేర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం (మార్చి 23)




ఈ రోజు వాతావరణ శాస్త్ర వేత్తలకు చాలా ప్రత్యేకమైన రోజు: ఇది ప్రపంచ వాతావరణ దినోత్సవం. తీవ్రమైన వాతావరణ దృగ్విషయం నుండి జనాభాను రక్షించే ముందస్తు హెచ్చరికల వ్యాప్తిలో శాస్త్రవేత్తలు చేసిన కృషి జ్ఞాపకం ఈ రోజు . ఈ నిపుణులు లేకపోతే, మానవ ప్రాణనష్టం ఈనాటి కన్నా చాలా ఎక్కువ. ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 23న నిర్వహించబడుతుంది. ప్రకృతి సహజ అవసాలపై వాతావరణ మార్పులు చూపే ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కలిగించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. సమాజపు భద్రత, శ్రేయస్సు కోసం జాతీయ వాతావరణ, జల సేవలు అందించే సహకారం గురించి ఈరోజు గుర్తుచేసుకుంటారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంబంధించి వాతావరణంపై అధ్యయనం చేసేందుకు 1950, మార్చి 23న 180 దేశాల సభ్యత్వంతో ప్రపంచ వాతావరణ సంస్థ ప్రారంభించబడింది. ఆ సంస్థ ఏర్పడిన రోజును ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవంగా నిర్ణయించబడింది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం జరుపబడుతుంది. వాతావరణ శాఖ నిపుణుల ఆధ్వర్యంలో ప్రజలకోసం అవగాహన సమావేశాలు, ఛాయాచిత్ర ప్రదర్శనలు జరుగుతాయి. వాతావరణ పరిశోధన చేసిన వాళ్ళకు ఈ దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ వాతావరణ సంస్థ బహుమతి, ప్రొఫెసర్ డాక్టర్ విల్హో వైసెల్ అవార్డు, ది నార్బర్ట్ గెర్బియర్-మమ్ అంతర్జాతీయ అవార్డులు బహుమతులు అందజేయబడుతాయి. ఈ దినోత్సవాన్ని జరుపుకోవడానికి చాలా దేశాలు తపాలా బిళ్ళలను, ప్రత్యేక తపాలా స్టాంపు గుర్తులను విడుదల చేస్తాయి.. అర్ధ శతాబ్దం క్రితం, 1950 లో ఈ రోజు లాంటి రోజున ప్రపంచ వాతావరణ సంస్థ సృష్టించబడింది (%వావీవీ%) తీవ్రమైన వాతావరణ విషయాలపై హెచ్చరికలను వ్యాప్తి చేయడానికి 30 సభ్య దేశాలు మరియు భూభాగాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. వాతావరణం మరియు భూమి మరియు మహాసముద్రాలతో వారి పరస్పర చర్యలపై అధికారిక సమాచారాన్ని అందించడానికి ఐక్యరాజ్యసమితి అధికారం కలిగిన ఏకైక ఏజెన్సీ ఇది.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్, 9490833108.

# మత్తు వదిలి మనిషయ్యాడు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- రోజూ పూటుగా మద్యం సేవించి కుటుంబ సభ్యులను చితకబాదేవాడు. ఒరిస్సా లోని, గంజాం జిల్లా బరంపూర్కు చెందిన సునం సుబుదికి తల్లి, సోదరుడు ఉన్నారు. ఈ రోగానికి ముందు అక్కడ హొటల్లో చక్కగా పనిచేసేవాడు. వ్యాధి ముదరడంతో పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోయేవాడు. ఆరు నెలల క్రితం ఊరు వదిలి వైజాగ్ వచ్చేసాడు. రైల్వే స్టేషన్లో ఏయూటీడి సిబ్బంది రెస్క్యూ చేసి జీవియంసి టి.యస్.ఆర్ షెల్టర్ హొంకి తరలించి ట్రీట్మెంట్ ఇప్పించడంతో త్వరగా కోలుకున్నాడు. సునంద సుబుది అడ్రస్ చెప్పడంతో బరంపూర్ లోని తల్లి దేబజని నీ సుబుదికి క్షేమంగా అప్పగించడం జరిగింది. వారు ఆనందంతో ఏయూటీడి, శ్రద్ధా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# క్రీడా సమాచారమ్

## కోహ్లీ.. చివరి వరకూ పోరాడే ప్లేయర్: ఫిల్ సాల్ట్



ఇంటర్నెట్ డెస్క్: గతేడాది వరకు కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున ఆడి మెరుపు ఇన్నింగ్స్‌లు అందించిన ఇంగ్లాండ్ హిట్టర్ ఫిల్ సాల్ట్ ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో బెంగళూరుకు మారిపోయాడు. తొలి మ్యాచ్‌లో కేకేఆర్‌తోనే ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. గత మెగావేలంలో రూ. 11.50 కోట్లకు సాల్ట్‌ను బెంగళూరు దక్కించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి ఆర్సీబీ ఓపెనర్‌గా సాల్ట్ మైదానంలోకి అడుగు పెట్టనున్నాడు. ఈ క్రమంలో కోహ్లీ పై సాల్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

"విరాట్ కోహ్లీ అద్భుతం. మంచి మనసు కలిగిన వ్యక్తి. ఆట విషయానికొచ్చేసరికి అతడొక సూపర్ కాంపిటేటర్. చివరి వరకూ పోరాడే తత్వం కలిగిన ప్లేయర్. ఇప్పుడు మేమిద్దరం కలిసి ఆడేందుకు సిద్ధమవుతున్నాం. అతడితో కలిసి బ్యాటింగ్ చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఒకే జట్టుకు ప్రాతినిధ్యం వహించడం ఆనందంగానూ ఉంది" అని సాల్ట్ వెల్లడించాడు. ఈ ఇంగ్లాండ్ ఆటగాడి కోసం అతడి గర్ల్‌ఫ్రెండ్ అబి మెక్‌లావెన్ ఐపీఎల్ మ్యాచ్‌లకు హాజరుకానుండటం గమనార్హం.

**ఈడెన్‌లో కోహ్లీ రికార్డు ఇదీ..**

ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో బెంగళూరు తలపడనుంది. ఈ క్రమంలో ఈడెన్‌లో విరాట్‌కు మంచి రికార్డే ఉంది. ఇక్కడ 12 ఇన్నింగ్స్‌ల్లో 371 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది. గత 17 సీజన్లలో ఒక్కసారి కూడా కప్‌ను సాధించని ఆర్సీబీ ఈసారి మాత్రం ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తోంది. మొదటి మ్యాచ్‌తోనే తమ ఉద్దేశం ఏంటో బలంగా చెప్పాలని చూస్తోంది. ఓపెనర్లుగా ఫిల్ సాల్ట్, విరాట్ మంచి ఆరంభం ఇస్తే మరోసారి భారీ స్కోర్లను చూసే అవకాశం అభిమానులకు దక్కినట్లే.

## వర్షం ముప్పు లేనట్లే?




ఇంటర్నెట్ డెస్క్: నిన్నటివరకు కోల్‌కతా వాతావరణం చూసిన క్రికెట్ అభిమానులు తీవ్ర నిరాశకు గురై ఉంటారు. కానీ, తాజా ఆక్యూ వెదర్ రిపోర్ట్‌ను చూస్తే మాత్రం ఎగిరి గంతేయడం ఖాయం. ఎందుకంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ తొలి మ్యాచ్‌కు వేదిక ఈడెన్ గార్డెన్స్. ఇది కోల్‌కతాలోనే ఉంది. ఇవాళ రాత్రి 7.30 గంటలకు కోల్‌కతా నైట్‌రైడర్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంటుందనే ఆందోళనలో ఫ్యాన్స్ ఉన్నారు. కానీ, మ్యాచ్ సమయానికి చినుకులు పడవని.. ఎలాంటి ఆటంకం లేకుండా సాగుతుందని ఆక్యూవెదర్ రిపోర్ట్ చెబుతోంది. ప్రస్తుతం వాతావరణం మాత్రం కాస్త పొడిగానే ఉన్నప్పటికీ.. సాయంత్రానికి కాస్త మబ్బులు పట్టే అవకాశం ఉంది. అయితే, మ్యాచ్ మొదలయ్యేసరికి వాతావరణం ఎలా ఉంటుందో ఆక్యూ వెదర్ అంచనాలను తెలుసుకుందాం.

సాయంత్రం 5 గంటల వరకు: సాయంత్రం 4 గంటలకు కోల్‌కతాలో క్లౌడీగా ఉన్నప్పటికీ.. పొడి వాతావరణమే ఉంటుంది.

సాయంత్రం 6 గంటలకు: మధ్యాహ్నంతో పోలిస్తే ఈ సమయంలో మబ్బులు కాస్త ఎక్కువగానే ఉంటాయి. కానీ, వర్షం పడే అవకాశాలు చాలా తక్కువే. ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి. ఎలాంటి ఆటంకాలు ఉండకపోవచ్చు.

రాత్రి 7 గంటలకు: కోల్‌కతా - బెంగళూరు మ్యాచ్‌కు టాస్ పడే సమయం. అప్పుడూ మబ్బులు ఉన్నప్పటికీ వర్షం పడే అవకాశం లేదు. గాలి నాణ్యత మాత్రం అనారోగ్యకరంగా రిపోర్ట్‌లో చూపిస్తోంది.

రాత్రి 12 గంటల వరకు: ఆక్యూ వెదర్ నివేదిక ప్రకారం మ్యాచ్ జరిగినంతసేపూ వర్షం ఆటంకం లేనట్లే. వాతావరణం కాస్త పొడిగానే ఉండే అవకాశం ఉంది. తేమ శాతం ఎక్కువగా ఉంటుందని నిపుణులు అంచనా వేశారు.

## హార్దిక్‌ను ఆపడం కష్టమే : ముంబయి మాజీ కోచ్



ఇంటర్నెట్ డెస్క్: భారత జట్టులో కీలక ఆల్ రౌండర్‌గా రెండు ఐసీసీ ట్రోఫీలను గెలిపించిన హార్దిక్ పాండ్యను ఈసారి ఐపీఎల్‌లో అడ్డుకోవడం చాలా కష్టమని మాజీ కోచ్ బౌచర్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2024.. హార్దిక్ పాండ్యకు ఎన్నో నిద్ర లేని రాత్రులు మిగిల్చిన సీజన్. గుజరాత్ టైటాన్స్‌ను వదిలి ముంబయి జట్టుకు సారథిగా వచ్చాడు. దీంతో రోహిత్‌ను పక్కనపెట్టి మరీ కెప్టెన్సీ తీసుకోవడంతో ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ప్రతి మ్యాచ్ సందర్భంలోనూ ఎగతాళి చేశారు. అయితే, గత టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాండ్యపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం. టీమ్ ఇండియా విజేతగా నిలవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. దీంతో ఈసారి ఐపీఎల్‌లో పాండ్యకు గత అనుభవం ఎదురవదని మాజీ కోచ్ మార్క్ బౌచర్ వ్యాఖ్యానించాడు. 2024 ఐపీఎల్ సీజన్‌లో ముంబయికి అతడే కోచ్‌గా వ్యవహరించాడు.

"హార్దిక్ పాండ్య కు గతేడాది చాలా క్లిష్టమైన సీజన్. మైదానంలో ఎక్కడ కనిపించినా ప్రేక్షకులు హేళన చేశారు. అతడు వాటన్నింటిని భరించాడు. ఇప్పుడు దక్కుతున్న గౌరవానికి వందశాతం అర్హుడే. జీవితంలో ఏ క్రికెటరూ అలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలని భావించడు. కానీ, హార్దిక్ యుద్ధం చేసినట్లు శ్రమించే క్రికెటర్. క్లిష్టమైన సమయాలు, గాయాలు, ఫామ్.. ఇలా ఎన్నో అవాంతరాలను దాటుకొని వచ్చాడు" అని బౌచర్ వెల్లడించాడు. పాండ్య నాయకత్వంలోని ముంబయి ఇండియన్స్ ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు హార్దిక్ దూరం కానున్నాడు. గతేడాది ముంబయి ఆడిన చివరి మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో సీఎస్కేతో పోరుకు పాండ్య బదులు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తాడు.

**నిర్భయంగా ఉండే తత్వం: హర్భజన్**

" హార్దిక్ పాండ్య నమ్మకమైన ప్లేయర్. పాజిటివ్ దృక్పథం ఎక్కువ. ఆత్మవిశ్వాసంతో ఏ పనినైనా అలవోకగా చేసేస్తాడు. అదే ఇతరుల నుంచి పాండ్యను వేరు చేస్తుంది. గతేడాది అతడు ఎదుర్కొన్న వాటిని చూస్తే చాలా బాధేసింది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. రెండు ఐసీసీ ట్రోఫీలను టీమ్‌ఇండియా నెగ్గడంలో పాండ్య పాత్ర ఉంది. ప్రస్తుత సంవత్సరంలో పాండ్య అత్యుత్తమ స్థితిలో ఉన్నాడు. పొరపాట్లన్నీ గతేడాది ముగిసిపోయాయి. ఇప్పుడు కొత్తగా ప్రారంభించనున్నాడు" అని భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు.

## ఇంతకంటే చెత్త ఫ్రాంచైజీ మరొకటి ఉండదు

### - 'లక్నో'పై నెటిజన్లు ఫైర్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి ముందు లక్నో సూపర్ జెయింట్స్ తీవ్ర స్థాయిలో విమర్శలు మూటగట్టుకుంటోంది. ఇంతకంటే చెత్త ఫ్రాంచైజీ ఇంకొకటి ఉండదంటూ క్రికెట్ ప్రేమికులు సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు పెట్టి కొనుకున్నాం కాబట్టి.. ఆటగాళ్ల భావోద్వేగాలతో ఆడుకోవచ్చనే సంస్కృతికి వీడ్కోలు పలకాలని హితవు పలుకుతున్నారు.

**భారీ ధరకు కొనుగోలు**

అసలేం జరిగిందంటే.. ఐపీఎల్ మెగా వేలం-2025లో లక్నో యాజమాన్యం సౌతాఫ్రికా హార్డ్ హిట్టర్ డేవిడ్ మిల్లర్ ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. గతేడాది గుజరాత్ టైటాన్స్‌కు ఆడిన ఈ విధ్వంసకర వీరుడు ఆక్షన్‌లోకి రాగా.. రూ. 7.5 కోట్లకు లక్నో కొనుగోలు చేసింది.

ఇక మార్చి 22న ఐపీఎల్ తాజా ఎడిషన్ ఆరంభం కానుండగా.. మార్చి 24న లక్నో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. విశాఖపట్నం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఇరుజట్లు విశాఖకు చేరుకున్నాయి. ఇదిలా ఉంటే.. లక్నో ఫ్రాంచైజీ డేవిడ్ మిల్లర్‌తో ఓ ఇంటర్వ్యూయర్ జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. ఇందులో ఓ వ్యక్తి.. మీ కెరీర్‌లో బిగ్గర్ హార్ట్‌బ్రేక్ ఏది? అంటూ మిల్లర్‌ను ప్రశ్నించాడు.

**బిగ్గర్ హార్ట్‌బ్రేక్ ఏది? నవ్వుతూ ప్రశ్నలు**

ఇందులో.. "గుజరాత్ టైటాన్స్ తరఫున 2023 ఫైనల్లో ఓటమి.. 2014లో పంజాబ్ కింగ్స్ ఫైనల్ ఓటమి.. లేదంటే.. వరల్డ్‌కప్-2019, 2021లలో సౌతాఫ్రికా గ్రూప్ దశలోనే నిష్క్రమించడం.. లేదా టీ20 వరల్డ్‌కప్-2024 ఫైనల్లో ఓటమి.. అదీ కాదంటే వన్డే వరల్డ్‌కప్-2023 సెమీస్‌లో ఓటమి.. లేదంటే.. చాంపియన్స్ ట్రోఫీ-2025లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి.. వీటిల్లో మీ హృదయాన్ని ముక్కలు చేసిన సంఘటన ఏది?" అంటూ బోలెడన్ని ఆప్షన్లు కూడా ఇచ్చాడు.

అంతేకాదు.. సదరు వ్యక్తి నవ్వుతూ ఈ ప్రశ్నలు అడగటం గమనార్హం. ఇందుకు మిల్లర్ బాధగా, దిగాలుగా ముఖం పెట్టుకుని సమాధానాలు ఇచ్చాడు. అయితే, ఇంటర్వ్యూయర్ మాత్రం నవ్వుతూనే ఉన్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లక్నో.. 'ఇకపై మిల్లర్‌కు ఇలాంటి బాధలు ఉండవు' అంటూ తాము ఈసారి టైటిల్ గెలవబోతున్నట్లు క్యాప్షన్ ఇచ్చింది.

## జనావాసాల మధ్యలో మద్యం మాల్..?



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం ఎక్కడికక్కడ ఏరులై పారుతోంది. ఇప్పుడు మాల్ రూపంలో పెద్ద మద్యం దుకాణం జనావాసాల మధ్యలో పెట్టడానికి చకచకా పనులు జరుతున్నాయి. అది కూడా. ఒడిశా గవర్నర్, తూర్పు నావికాదళ అధిపతి వంటి ప్రముఖులు నివసించే ప్రాంతంలో పెట్టడం చర్చనీయాంశమైంది. దీంతో స్థానికులంతా కూటమి ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ 28వ వార్డు రామ్ నగర్లోని ప్రభుత్వ అతిథి గృహం ఎదురుగా ఉన్న తూర్పు నావికా దళం అధిపతితో పాటు నగరంలోని ప్రముఖులు నివాసం ఉండే దసపల్లా హిల్స్ ప్రాంతంలో మద్యం మాల్ ఏర్పాటు చేస్తున్నారు. అది కూడా ఒక నివాస అపార్ట్మెంట్ను వాణిజ్య స్థలంగా దసపల్లా హిల్స్ ప్రాంతంలో మద్యం దుకాణం కోసం సిద్ధం చేస్తున్న నివాస భవనం మార్చుతూ స్టాక్ పాయింట్గా రూపొందిస్తు న్నారు. ఇలా ఒక నివాస గృహాన్ని వాణిజ్య స్థలం గా మార్చాలంటే జీవీఎంసీ అనుమతులు తప్పని సరి. అయితే సదరు వ్యక్తులు అటువంటి అనుమ తులు ఏమీ తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఇలా నివాస గృహాల మధ్య మద్యం మాల్ ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ కు,, జీవీఎంసీ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే దీన్ని నిలుపుదల చేయాలని అధికారులను కోరుతున్నారు.

## నేడే కళాకారులకు జిల్లాస్థాయి అవార్డులు

### కళా ప్రవీణ 2025 పురస్కారాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖపట్నం కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విశాఖ జిల్లాలోని అత్యంత ప్రతిభ కనబరిచిన కళాకారులకు "కళా ప్రవీణ 20 25" పురస్కారాలతో సత్కరిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు కే జనార్ధన్, పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం వి జేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులను ఎంపిక చేసి సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నట్లుతెలిపారు. విభిన్న కళా రంగాలకు చెందిన కళాకారులు సుమారు 2000 మంది ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారన్నారు. కళాకారుల్లో ఐక్యతను పెంపొందించేందుకు వనభోజన మహోత్సవాలు, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాలు గత పదేళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సినీ నిర్మాత కంచర్ల అచ్చుతరావు సహకారంతో ఆదివారం అవార్డులు అందుకుంటున్న వారిలో జబర్దస్త్ సత్తిపండు,ప్రముఖ పౌరాణిక నటులు కే.సత్య నాయుడు, హాస్య కళా రంగంలో అనేక రికార్డులు నెలకొల్పిన ఇమంది ఈశ్వరరావు, పద్మ విభూషణ్ వెంకట చినసత్యం గారి శిష్యుడు డాక్టర్. లలిత కుమార్ గుప్తా, ప్రముఖ కొరియోగ్రాఫర్ వాసుదేవరావు,సీనియర్ గిటారిస్ట్ డేనియల్, ఇంద్రజాలికుడు అక్తర్ హుస్సేన్, అంతర్జాతీయ జానపద నృత్య కళాకారిణి ఎన్.జోషిత,సీనియర్ మిమిక్రీ ఆర్టిస్ట్ మల్లవరపు చిరంజీవి, సీనియర్ సింగర్ అనపర్తి సునీత, యువ శాస్త్రీయ నృత్య శిక్షకురాలు ఆర్. జీవన కిరణ్మయి, మాత కళాపీఠం పల్లి నాగభూషణం, ఆధ్యాత్మిక సేవకుడు కొండ్రు రామారావు, క్రియేటివ్ ఆర్టిస్ట్ డి. శ్రీనివాసరావు, భవదీయం ఆలయ సేవల ట్రస్ట్ కోలాట కళా కారిణి పాకాలపాటి ధనలక్ష్మి లు వున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సినీ డైరెక్టర్ యాదకుమార్, నంది అవార్డు గ్రహీత ఎం. శివజ్యోతి, ఈటీవీ పాడుతా తీయగా ఫెమ్ కీబోర్డ్ ప్లేయర్ మనోహర్ ప్రసాద్, ధనుసుజయ పట్నాయక్, కే. రమణారావులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించడంతో వర్గీకరణ విజయోత్సవ సభను జిల్లా జడ్జి కోర్టు ఎదురుగా ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం సోమవారం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ ఇంఫామ్ మ్యాక్ స్టేట్ ప్రెసిడెంట్ కాకుమాను రాజ శిఖామణి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగల పూడి అనిత, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర పాల్గొంటున్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్లోబ ల్ ఇన్ఫార్మ్ మాక్ జాతీయ అధ్యక్షురాలు రత్నప్రభ , సెక్రటరీ కూచిపూడి బాబురావు , నేషనల్ కన్వీన ర్ డాక్టర్ తెన్నేటి జయరాజు తదితరులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు..






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, For advertisements (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77390.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.